RNI: TELTEL12215

https://www.youtube.com/@PrabhathaSuryuduNews

https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు


నిజం దాగదు.. వార్త ఆగదు

జాతీయ తెలుగు దినపత్రిక

www.prabhathasuryudu.com

తెలంగాణ | ఎడిటర్ : చెరుకు ఉపేందర్ | గురువారం 13-03-2025

సంపుటి : 2 | సంచిక : 277 | పేజీలు : 8 | వెల రూ. :5/-



## రష్మికా మందన్నా ఆమె రికార్డునే చెరిపేస్తుందా?

రాజ్ కుమార్ రావ్-శ్రద్ధా కపూర్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన `స్త్రీ 2` ఎలాంటి విజయం సాధించిందో తెలిసిందే. `స్త్రీ`కి సీక్వెల్ చిత్రం కావడంతో భారీ అంచనాల మధ్య రిలీజ్ అయింది. భారీ వసూళ్లు సాధిస్తుందని అంచనాలున్నాయి? కానీ అంతకు మించి రికార్డు వసూళ్లు సాధించి హారర్ చిత్రాల్లో ఓ బ్రాండ్ గా మారిన సంగతి తెలిసిందే.

08



## ప్రభుత్వ విద్యారంగం తీరు

# అధ్వాన్నం

- ప్రైవేటు రంగంతో పోటీపడలేక పోతున్నారు
- విద్యారంగానికి పెద్దపీట వేస్తున్నాం
- లెక్చరర్లు కళాశాలను తీర్చిదిద్దాలి
- గత పాలనలో నిరుద్యోగ సమస్య తీవ్రం
- అధికారంలోరి రాగానే 55 రోజుల్లో నియామకాలు
- ఉద్యోగ నియామకపత్రాలు అందించిన సిఎం రేవంత్

**హైదరాబాద్, ప్రభాత సూర్యుడు:**

తెలంగాణలోని ఇంటర్ కాలేజీలను గొప్పగా తీర్చి దిద్దాల్సిన బాధ్యత జూనియర్ లెక్చరర్ల మీద ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తమ ప్రభుత్వం విద్యారంగానికి పెద్ద పీట వేస్తున్నట్టు తెలిపారు. గత ప్రభుత్వంతో పోలిస్తే తమ ప్రభుత్వం ఉద్యోగ నియామకాలు వేగంగా చేపట్టిందన్నారు. గత ప్రభుత్వం సాగదీసి నిరుద్యోగుల ఆత్మహత్యలకు కారణమైందని.. కానీ తాము మాత్రం 55 రోజుల్లోనే నియామకాలు పూర్తి చేశామని రేవంత్ చెప్పుకొచ్చారు. కొత్తగా ఉద్యోగాలు పొందిన 1292 మంది జూనియర్ లెక్చరర్లకు, 240 మంది పాలిటెక్నికల్ లెక్చరర్లకు రవీంద్ర భారతిలో సీఎం రేవంత్ రెడ్డి

మిగతా 2లో

# అభివృద్ధి, ప్రగతివైపు తెలంగాణ అడుగులు

- రైతుల అభివృద్ధికి అనేక రకాల చర్యలు
- రుణమాఫీ, రైతుభరోసా వంటి పథకాల అమలు
- రికార్డుస్థాయిలో 260 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి
- తెలంగాణ అభివృద్ధిలో రైతుల భాగస్వామ్యం ఉంది
- గేమ్‌ఛేంజర్‌గా మహాలక్ష్మి పథకం నిలిచింది
- యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు
- తెలంగాణ అసెంబ్లీలో గవర్నర్ జిష్టుదేవ్ వర్మ ప్రసంగం
- సభకు హాజరైన విపక్షనేత కెసిఆర్



**హైదరాబాద్, ప్రభాత సూర్యుడు:**

అభివృద్ధి, ప్రగతివైపు తెలంగాణ అడుగులు వేస్తోందని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ప్రశంసించారు. మా ప్రభుత్వం సామాజిక న్యాయం సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు. తెలంగాణకు రైతులే ఆత్మ అని, వారి అభివృద్ధికి కృషి చేస్తున్నామని, ప్రజల కోసం నిరంతరం శ్రమించే వాళ్లే అన్నదాతలు అని జిష్ణుదేవ్ వర్మ కొనియాడారు. 260 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి చేసి దేశంలోనే తెలంగాణ రికార్డు సృష్టించిందని ప్రశంసించారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు బుధవారం ఉదయం గవర్నర్ ప్రసంగంతో ప్రారంభమయ్యాయి. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ప్రసంగించారు. తెలంగాణ భౌగోళిక ప్రాంతమే కాదని, ఒక భావోద్వేగ ప్రాంతమని, స్థిరత్వం, దృఢ సంకల్పానికి గుర్తు తెలంగాణ అని అన్నారు. తెలంగాణ అభివృద్ధిలో రైతుల భాగస్వామ్యం ఉందని, రైతులకు మద్దతివ్వడం వారిని శక్తిమంతులుగా తీర్చిదిద్దడమే తమ బాధ్యత అని, దేశంలోనే అత్యధికంగా ధాన్యం పండిస్తున్న రాష్ట్రం తెలంగాణ అని తెలియజేశారు. రైతులకు రుణమాఫీ చేశామని, ఇదే రైతుల పట్ల తమ ప్రభుత్వానికి

మిగతా 2లో



## మహిళాసాధికారిత

# టిడిపి పేటెంట్

- ఎన్టీఆర్ నుంచే మహిళా సంక్షేమానికి పెద్దపీట
- విద్యాఉద్యోగాల్లో 33శాతం రిర్వుషన్లు మా ఘనతే
- తల్లికి, చెల్లికి ఆస్తులను పంచి ఇవ్వని వ్యక్తి పాలన చేశాడు
- డీలిమిటేషన్‌తో 75మంది మహిళలకు అసెంబ్లీలో చోటు
- మహిళా సాధికారతపై అసెంబ్లీలో సిఎంచంద్రబాబు

**అమరావతి, ప్రభాత సూర్యుడు:**

తమ ప్రభుత్వంలో ఏ కార్యక్రమం చేపట్టినా మహిళలను దృష్టిలో పెట్టుకునే చేశామని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. శాసనసభలో మహిళా సాధికారితపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. ఓవైపు మహిళా దినోత్సవం జరుపుకుంటున్న సమయంలోనే మహిళల పట్ల వివక్షత చూపడం జరుగుతోందన్నారు. ఎన్టీఆర్ టీడీపీ పెట్టినప్పటి నుంచి ఉమెన్ ఎంపవర్‌మెంట్‌కు కృషి చేశారని గుర్తు చేశారు. మహిళా సాధికారిత కోసం నిన్న, నేడు, రేపు టీడీపీ పనిచేస్తుందని స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ సిద్ధాంతం జండర్ ఈక్విటీ ద్వారా ఆడవారికి సమాన అవకాశాలు కల్పించడమని తెలిపారు. మహిళా సాధికారతను మాటల్లో చెప్పడం కాదని.. చేతల్లో చేసి చూపించాలన్నారు. తెదేపాతోనే మహిళా సాధికారత ప్రారంభమైందని చెప్పారు. మహిళలకు ఆస్తిలో

మిగతా 2లో



## గవర్నర్ ప్రసంగంలో కొత్తదనం ఏమీ లేదు

- గ్యారెంటీలపై గాంధీ కుటుంబం హామీ ఇవ్వాలి
- ఎమ్మెల్సీ కవిత

2లో



## గాంధీభవన్‌లో ప్రెస్‌మీట్‌లా గవర్నర్ ప్రసంగం

- గవర్నర్ చేత అన్నీ అబద్దాలు చెప్పించాలి
- పటుల ఎండుతున్నా ఎక్కడా ప్రస్తావన లేదు
- మీడియా పాయింట్ వద్ద కెటిఆర్ విమర్శలు

**హైదరాబాద్, ప్రభాత సూర్యుడు:**

గాంధీ భవన్‌లో కాంగ్రెస్ కార్యకర్తల ప్రెస్‌మీట్‌లా గవర్నర్ ప్రసంగం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ల కల్వకుంట్ల తారకరామారావు విమర్శించారు. గవర్నర్ ప్రసంగం అనంతరం శాసనసభ మీడియా పాయింట్‌లో విలేకరులతో మాట్లాడారు. ప్రజలకు ఇచ్చిన 420 హామీలు ఈ ప్రభుత్వం, ఆరు గ్యారంటీల గురించి ఏమైనా కొత్త విషయాలు చెబుతారేమోనని అనుకున్నామన్నారు. 'గత 15నెలల పేలవమైన, అట్టర్‌ఫ్లాప్ పరిపాలన గురించి ప్రాయశ్చిత్తం చేసుకునేవిధంగా గవర్నర్ ప్రసంగం ఉంటుందని భావించాం. ఇది గవర్నర్ ప్రసంగం లేదు. ఒకమాటలో చెప్పాలంటే గాంధీ భవన్‌లో కాంగ్రెస్ కార్యకర్తల ప్రెస్‌మీట్‌లా ఉంది తప్పా.. గవర్నర్ ప్రసంగంలా

మిగతా 2లో

# మార్చి 27 వరకు అసెంబ్లీ సమావేశాలు

- 17,18 తేదీల్లో బిసి రిజర్వేషన్లపై చర్చ
- 19న బడ్జెట్..21,22 తేదీల్లో చర్చ
- బిఎఏసి సమావేశంలో నిర్ణయం



**హైదరాబాద్, ప్రభాత సూర్యుడు:**

లకమైన బడ్జెట్ ను 19వ తేదీన ఆర్థిక శాఖ మంత్రి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రవేశ పెడుతారు. 20వ తేదీన సెలవు కాబట్టి 21, 22వ తేదీల్లో బడ్జెట్ మీద చర్చిస్తారు. 24, 25, 26వ తేదీల్లో పద్దులపై చర్చలు జరుపుతారు. చివరగా 27వ తేదీన ద్రవ్య వినిమయ బిల్లును ప్రవేశ పెడుతారు. ఈ సమావేశాలు అత్యంత కీలకం కానున్నాయి. ఎందుకంటే బీసీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం బీసీలంతా ఎదురు చూస్తున్నారు. ఈ బిల్లులో బీసీ రిజర్వేషన్ల కోటాపై స్పష్టత వస్తే కీలక పరిణామాలు చోటుచేసుకుంటాయి. అంతే కాకుండా కేసీఆర్ ఓడిపోయిన తర్వాత మొదటిసారి అసెంబ్లీలో ప్రసంగించబోతున్నారు. ప్రతిపక్షాలకు ధీటుగా సమాధానాలు చెప్పాలని రేవంత్ ప్రభుత్వం

మిగతా 2లో



## గవర్నర్‌కు కేటీఆర్ తక్షణమే క్షమాపణ చెప్పాలి

కేటీఆర్ కామెంట్స్ కి టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కౌంటర్ ఇచ్చారు. గవర్నర్ ప్రసంగాన్ని అవమాన పరిచే విదంగా కేటీఆర్ మాట్లాడ్డం ఆయన అహంకారానికి పరాకాష్ట. అధికారం పోయి రోడ్డు మీద పడ్డా కూడా కేటిఆర్ కు అహంకారం పోలేదు. గవర్నర్కు కేటీఆర్ తక్షణమే క్షమాపణ చెప్పాలి. గవర్నర్లను అవమానించిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీది.

3లో



2లో

## రోజులపాటు అసెంబ్లీ జరపాలి

- బిఎసి సమావేశంలో డిమాండ్ చేశాం
- మాజీ మంత్రి హరీష్ రావు వెల్లడి

కనీసం 20 రోజులు అసెంబ్లీ నడపాలని బీఏసీలో డిమాండ్ చేశామని బిఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు తెలిపారు. బీఏసీ సమావేశం తర్వాత మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాజీ మంత్రి మాట్లాడుతూ.. ప్రశ్నాపత్రాలు లీక్ అయినట్లు.. అసెంబ్లీ బిజినెస్ ముందే లీక్ అవటంపై అభ్యంతరం తెలిపామన్నారు.



## గాంధీభవన్‌లో ప్రెస్‌మీట్‌లా

# గవర్నర్ ప్రసంగం

మొదటిపేజీ తరువాయి

లేదు. గవర్నర్ నోటి వెంట ఒకటికాదు రెండు చాలా అబద్దాలు చెప్పించారు. గవర్నర్ నోటివెంట అసత్యాలు పలకాల్సి రావడంపై బాధపడుతున్నాం. కాంగ్రెస్ సర్కారు ఘోర వైఫల్యం వల్ల ఈ రోజు రాష్ట్రంలో రైతాంగం ఆందోళనలో ఉందని కేటీఆర్ తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడికక్కడ పంటలు ఎండిపోతున్నయ్. ఇప్పటికే 480 పైచీలుకు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. కనీసం ఒక మాట రైతులకు స్వాంతన చేకూర్చే, ఉపశమనం, భరోసా ఇచ్చేమాట గవర్నర్ నోటినుంచి వస్తుందేమోనని ఆశించాం. పంటలు ఎండిపోకుండా కాపాడుతాం. పంటలకు నీరు ఇస్తాం. బుద్ధి తెచ్చుకున్నాం. ఇకనైనా బుద్ధితో మెదులుతామని చెప్పి ఒక్క మాట చెబుతారని అనుకున్నాం. వారి నోటివెంట ఒక్క మాట రాలేదు. అసలు ఈ రోజు వరకు రాష్ట్రంలోని ఏ గ్రామంలో కూడా 25శాతం నుంచి 30శాతానికి మించి రుణమాఫీ జరుగలేదు. దీనిపై పోయిన శాసనసభలో ప్రభుత్వాన్ని అడిగినం. సీఎం సొంత ఊరికి పోదామా? సొంత నియోజకర్గానికి పోదామా? ప్లేస్, సమయం మీ ఇష్టం.. ఊరు మీఇష్టం అని చెప్పాం. ఒక ఊరిలో వందశాతం రుణమాఫీ జరిగితే మేం అందరం రాజీనామా చేస్తామని చెప్పాం. కానీ, మళ్లీ ఈ రోజు గవర్నర్ నోటివెంట రుణమాఫీ అయిపోయింది.. లక్షలాది మంది రైతులు సంతోషంగా ఉన్నరని గవర్నర్‌తో అబద్దాలు చెప్పించి.. గవర్నర్ స్థాయిని సైతం దిగజార్చి మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం తన భ్రష్టత్వాన్ని, నీచత్వాన్ని బయటపెట్టుకుంది' అంటూ కేటీఆర్ మండిపడ్డారు. పెట్టుబడి సాయం అందని రైతులు, రుణమాఫీ కాక.. కేసీఆర్ హయాంలో ఉన్న రైతుబంధును సైతం కనీసం అమలు చేసే పరిస్థితి లేక ఆగమాగమైపోతుంటే.. రైతుబంధు మొత్తం అందింది.. అది మాత్రమే కాకుండా రైతు కూలీలకు సహాయం చేస్తున్నామని గవర్నర్ నోటి వెంట అబద్దాలు చెప్పించడమంటే గవర్నర్‌కు కూడా అవమానం. గవర్నర్ దీన్ని గుర్తించాలి. సాగునీటి సంక్షోభం రోజు రోజుకు తీవ్రమవుతుంది. కేసీఆర్‌పై ద్వేషంతో, బీఆర్ఎస్‌పై గుడ్డి కోపంతో మేడిగడ్డకు మరమ్మతులు చేయకుండా 15నెలలు ఎండపెట్టడం వల్ల గోదావరి పరీవాహక ప్రాంతంలో ఎండిపోతున్న ప్రతి ఎకరా పంటకు బాధ్యత తీసుకోవాల్సింది రేవంత్‌రెడ్డి అనే ఈ ముఖ్యమంత్రి. రేవంత్‌రెడ్డి అనే చేతగాని ముఖ్యమంత్రి వల్ల రాష్ట్రంలో లక్షలాది ఎకరాల్లో పంటలు ఎండుతున్నాయి. పంట ఎండిపోయి రైతులు అవస్థలు పడుతున్నరైతులు.. పంటలకు నిప్పుపెట్టుకుంటున్నరు రైతులు, పొలాల్లో గొర్రెలు మేకలను మేపుతున్న రైతులు గవర్నర్ ప్రసంగం నుంచి ఒక్క మాట కోసం ఇవాళ ఎదురుచూశారు. మేం పంటలు ఎండిపోకుండా కాపాడుతాం.. మేం ఉన్నాం.. ఈ ప్రభుత్వం మీకు భరోసా ఇస్తుంది. మేడిగడ్డను రిపేర్ చేస్తాం. ఇన్నిరోజులు కేసీఆర్‌పై కోపంతో తప్పు చేశామని ప్రాయశ్చిత్తం చేసుకుంటరనుకున్నామని.. కానీ, ఆ సోయి ఈ ప్రభుత్వానికి లేదు. కనీసం ఒక మాట మాత్రంగా కూడా ఎండుతున్న పంటలు, సాగునీటి సంక్షోభం.. 480 మంది రైతుల ఆత్మహత్యలపై ఒక్కమాట మాట్లాడకపోవడం అంటే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రాధాన్యతలు ఎట్ల ఉన్నయో దీన్ని బట్టే తెలుసుకోవచ్చని అంటూ కేటీఆర్ విమర్శించారు.

## మార్చి 27 వరకు అసెంబ్లీ సమావేశాలు

మొదటిపేజీ తరువాయి

కసరత్తులు స్టార్ట్ చేసింది. కాబట్టి గతంలో జరిగిన సమావేశాల కంటే ఈ సమావేశాలు మరింత వేడెక్కడం ఖాయం. స్పీకర్ గడ్డం ప్రసాదకుమార్ అధ్యక్షతన జరిగిన బిఎసి సమావేశంలో అసెంబ్లీ పనిదినాలపై చర్చించారు. అసెంబ్లీలో స్పీకర్ ఛాంబర్‌లో స్పీకర్ గడ్డం ప్రసాద్ లకమైన బడ్జెట్ ను 19వ తేదీన ఆర్థిక శాఖ మంత్రి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రవేశ పెడుతారు. 20వ తేదీన సెలవు కాబట్టి 21, 22వ తేదీల్లో బడ్జెట్ మీద చర్చిస్తారు. 24 , 25, 26వ తేదీల్లో పద్దులపై చర్చలు జరుపుతారు. చివరగా 27వ తేదీన ద్రవ్య వినిమయ బిల్లును ప్రవేశ పెడుతారు. ఈ సమావేశాలు అత్యంత కీలకం కానున్నాయి. ఎందుకంటే బీసీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం బీసీలంతా ఎదురు చూస్తున్నారు. ఈ బిల్లులో బీసీ రిజర్వేషన్ల కోటాపై స్పష్టత వస్తే కీలక పరిణామాలు చోటుచేసుకుంటాయి. అంతే కాకుండా కేసీఆర్ ఓడిపోయిన తర్వాత మొదటిసారి అసెంబ్లీలో ప్రసంగించబోతున్నారు. ప్రతిపక్షాలకు ధీటుగా సమాధానాలు చెప్పాలని రేవంత్ ప్రభుత్వం కసరత్తులు స్టార్ట్ చేసింది. కాబట్టి గతంలో జరిగిన సమావేశాల కంటే ఈ సమావేశాలు మరింత వేడెక్కడం ఖాయం. స్పీకర్ గడ్డం ప్రసాదకుమార్ అధ్యక్షతన జరిగిన బిఎసి సమావేశంలో అసెంబ్లీ పనిదినాలపై చర్చించారు. అసెంబ్లీలో స్పీకర్ ఛాంబర్‌లో స్పీకర్ గడ్డం ప్రసాద్ లకమైన బడ్జెట్ ను 19వ తేదీన ఆర్థిక శాఖ మంత్రి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రవేశ పెడుతారు. 20వ తేదీన సెలవు కాబట్టి 21, 22వ తేదీల్లో బడ్జెట్ మీద చర్చిస్తారు. 24 , 25, 26వ తేదీల్లో పద్దులపై చర్చలు జరుపుతారు. చివరగా 27వ తేదీన ద్రవ్య వినిమయ బిల్లును ప్రవేశ పెడుతారు. ఈ సమావేశాలు అత్యంత కీలకం కానున్నాయి. ఎందుకంటే బీసీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం బీసీలంతా ఎదురు చూస్తున్నారు. ఈ బిల్లులో బీసీ రిజర్వేషన్ల కోటాపై స్పష్టత వస్తే కీలక పరిణామాలు చోటు చేసుకుంటాయి. అంతే కాకుండా కేసీఆర్ ఓడిపోయిన తర్వాత మొదటిసారి అసెంబ్లీలో ప్రసంగించబోతున్నారు. ప్రతిపక్షాలకు ధీటుగా సమాధానాలు చెప్పాలని రేవంత్ ప్రభుత్వం కసరత్తులు స్టార్ట్ చేసింది. కాబట్టి గతంలో జరిగిన సమావేశాల కంటే ఈ సమావేశాలు మరింత వేడెక్కడం ఖాయం. స్పీకర్ గడ్డం ప్రసాదకుమార్ అధ్యక్షతన జరిగిన బిఎసి సమావేశంలో అసెంబ్లీ పనిదినాలపై చర్చించారు. అసెంబ్లీలో స్పీకర్ ఛాంబర్‌లో స్పీకర్ గడ్డం ప్రసాద్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈనెల 27 వరకు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని బీఏసీలో నిర్ణయించారు. గురువారం గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానాన్ని ప్రవేశపెట్టి.. దానిపై చర్చించి ఆమోదం తెలుపనున్నారు. అలాగే 14న హోలీ పండుగ నేపథ్యంలో సెలవు ప్రకటించారు. 16న ఆదివారం. 17న ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధతపై చర్చించనున్నారు. 18న బీసీ కులగణన, రిజర్వేషన్లపై చర్చ జరుగనుంది. 21నబడ్జెట్ పై చర్చించనున్నారు. అలాగే మూడు రోజుల పాటు పద్దులపై చర్చ జరుగనుంది. 27న ద్రవ్యవినిమయ బిల్లుకు ఆమోదం తెలుపుతారు. దాదాపు 11 రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు జరుగనున్నాయి. కనీసం 20 రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని స్పీకర్ దృష్టికి బీఆర్ఎస్ నేతలు తీసుకెళ్లారు. అయితే ఈనెల 27 వరకు సభను నిర్వహించాలని బీఏసీలో నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, శాసనసభా వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు, మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. అలాగే బీఆర్ఎస్ నుంచి హరీష్ రావు, ప్రశాంత్ రెడ్డి, బిజెపి నుండి మహేశ్వర్ రెడ్డి, సీపీఐ నేత కూనంనేని సాంబశివరావు, ఎంఐఎం నుంచి అక్బరుద్దీన్ ఓవైసీ హాజరయ్యారు.





# ప్రభుత్వ విద్యారంగం తీరు అధ్వాన్నం

మొదటిపేజీ తరువాయి

నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. తెలంగాణలో విద్యా ప్రమాణాలు పడిపోవడం ఆందోళనకరమన్నారు. కొత్తగా నియామకమైనవారు తెలంగాణ భవిష్యత్‌ను తీర్చిదిద్దాలని సూచించారు. ఉద్యోగాలపై కోర్టుల్లో చిక్కుముడులు విప్పుతూ సమస్యలు పరిష్కరిస్తున్నా మన్నారు. తెలంగాణలో ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీలతో గవర్నమెంట్ విద్యాలయాలు పోటీ పడలేకపోవడం బాధాకరం అన్నారు. ప్రైవేట్ స్కూళ్లలో చదువు చెప్పే వారికన్నా గవర్నమెంట్ లెక్చరర్లకే ఎక్కువ నాలెడ్జ్ ఉందని.. అయినా రిజల్ట్ వారికంటే తక్కువ రావడంపై శ్రద్ధ పెట్టాలన్నారు. ప్రైవేట్ సంస్థలకు ధీటుగా ప్రభుత్వ స్కూళ్లు, కాలేజీలను తీర్చి దిద్దాలని చెప్పుకొచ్చారు. ఒక ఇంట్లో ప్రభుత్వ ఉద్యోగం వస్తే..ఆ కుటుంబ భవిష్యత్ మారిపోతుందని.. వారి కష్టాలన్నీ తొలగిపోతాయని వివరించారు. భవిష్యత్ లో మరిన్నిన ోటిఫికేషన్లు ఇచ్చి తాము ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటామన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడటంలో నిరుద్యోగుల పాత్ర కీలకం అని గుర్తు చేశారు.ఉద్యోగ బాధ్యతలు చేపడుతున్న వారికి సీఎం అభినందలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇచ్చిన మాటల ప్రకారం 57,946 ఉద్యోగ నియామకాలు చేపట్టామని గర్వంగా చెబుతున్నామన్నారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో అయినా మొదటి సంవత్సరంలోనే 50 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు చేపట్టిన రాష్ట్రం తెలంగాణ మాత్రమే అని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో అభివృద్ధి పథంలో నడిస్తే భవిష్యత్ తరాల అభివృద్ధికి ఉపయోగపడుతుందన్నారు. తెలంగాణ ఉద్యమానికి నిరుద్యోగం కూడా ఒక కారణమన్నారు. తెలంగాణ సాధనలో నిరుద్యోగులది కీలకపాత్ర అని చెప్పుకొచ్చారు. కేసీఆర్ కుటుంబంలో ఉద్యోగాలు పోవడం వల్లే ఇప్పుడు నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తున్నాయన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఉద్యోగ నియామకాలు చేపట్టలేదని.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 50వేల ఉద్యోగ నియామకాలు చేపట్టామని తెలిపారు. దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందని గ్రహించాలన్నారు. 55 రోజుల్లోనే 11 వేల టీచర్ పోస్టులు భర్తీ చేశామన్నారు. విద్యార్థులపై ప్రభుత్వం పెట్టేది ఖర్చు కాదని.. అది వారి భవిష్యత్‌కు పెట్టుబడి అని చెప్పుకొచ్చారు. తెలంగాణలో విద్యా ప్రమాణాలు పెంచాలని తెలిపారు. ప్రభుత్వ స్కూళ్లలో విద్యాప్రమాణాలు పెంచేందుకే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌ను నిర్మించబోతున్నామన్నారు. ఇటీవలే 55 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కోసం రూ.11000 కోట్లు కేటాయించామని తెలిపారు. విద్యార్థి, నిరుద్యోగుల్లో నైపుణ్యాన్ని పెంచేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని సీఎం చెప్పారు. చదువుతో పాటు సాంకేతిక నైపుణ్యం ఉండాలన్నారు. ప్రపంచమంతా తెలంగాణ వైపు చూస్తోందన్నారు. ఐటీ, ఫార్మా రంగాల్లో ప్రపంచానికే తెలంగాణ నుంచి ఎగుమతులు జరుగుతున్నాయన్నారు. చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. క్రీడలు మన దేశ ప్రతిష్టను పెంపొందిస్తాయని చెప్పుకొచ్చారు. క్రికెటర్ సిరాజ్‌కు డీఎస్పీ ఉద్యోగం కల్పించామన్నారు. బాక్సర్ నిఖత్ జరీన్‌కు గ్రూప్ 1 ఉద్యోగం ఇచ్చామన్నారు. పారాలింపిక్స్ క్రీడాకారిణి దీప్తికి గ్రూప్ 2 ఉద్యోగం ఇచ్చామని అన్నారు. కొంతమంది స్టేచర్ స్టేచర్ అని మాట్లాడుతున్నారని.. స్టేచర్ ఉందని విర్రవీగినవారు స్టేచర్ మీదకు వెళ్లారన్నారు. స్టేచర్ అనేది స్థానానికి తప్ప వ్యక్తులకు ఉండదని తెలిపారు. కేసీఆర్ తమకు వారసత్వంగా ఇచ్చింది అప్పులు, తప్పులు మాత్రమే అని అన్నారు. ప్రతీ నెలా రూ. 6500 కోట్లు కేసీఆర్ చేసిన అప్పులు తప్పులకే సరిపోతుందన్నారు. రాష్ట్రానికి కేసీఆర్ ఆర్థికంగా క్యాన్సర్ ఇచ్చారని.. క్యాన్సర్ ముదురుతుంటే రాష్ట్రం దివాళా తీసిందంటారా అని అంటున్నారని.. వాస్తవాన్ని ఎన్నాళ్ళు దాచిపెడతారని అన్నారు. తాను వాస్తవాలు చెబుతుంటే? దిగిపో దిగిపో అని మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ కుటుంబం మొత్తం ఫ్యామిలీ ప్యాకేజ్‌లా అబద్దాలు మాట్లాడుతున్నారన్నారు. 'అబద్దాల ప్రాతిపదికన తాను రాష్ట్రాన్ని నడపను. వాస్తవాలు మీతో పంచుకుని రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తా. తెలంగాణలో భావితరాల భవిష్యత్ నిర్మాణానికి మీ సహకారం అవసరం. ఎంతసేపు సీఎం కుర్చీని లాక్కుంటామంటే ఎలా.. నన్ను పనిచేయనివ్వాలి కదా మీరు' అంటూ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రరభాకర్, కేశవరావు, మేయర్ గద్వాల విజయలక్ష్మి, సిఎస్ శాంతికుమారి, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## గవర్నర్ ప్రసంగంలో కొత్తదనం ఏమీ లేదు

హైదరాబాద్, ప్రభాత సూర్యుడు:

గవర్నర్ ప్రసంగంలో కొత్తదనం ఏమీ లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. గాంధీ కుటుంబానికి కేవలం ఎన్నికల సమయంలోనే తెలంగాణ గుర్తొస్తుందా ? అంటూ ప్రశ్నించారు. ప్రభుత్వం విఫలమవుతున్న నేపథ్యంలో గాంధీ కుటుంబం బాధ్యత తీసుకోవాలన్నారు. గాంధీ కుటుంబం సంతకాలు చేసిన గ్యారెంటీలను చూసే ప్రజలు ఓట్లు వేశారని.. స్థానిక కాంగ్రెస్ నాయకులను చూసి ప్రజలు ఓట్లు వేయలేదన్నారు. బాధ్యత తీసుకొని గాంధీ కుటుంబం తెలంగాణ ప్రజలకు జవాబు చెప్పాలన్నారు. గవర్నర్ ప్రసంగాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎన్నికల సమయంలో గాంధీ కుటుంబం వచ్చి ఇచ్చిన హామీల అమలుపై ప్రస్తావనే లేదని.. అబద్ధాలనే మళ్లీ అందమైన భాషలో చెప్పే ప్రయత్నం చేశారని విమర్శించారు. సమావేశాల్లో ప్రభుత్వాన్ని ఎండగడుతామన్నారు. రూ.లక్షా50వేల కోట్ల అప్పులు చేసినా ఒక్క హామీని కూడా సంపూర్ణంగా అమలు చేయలేదని ఆరోపించారు. మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామన్న హామీని విస్మరించిందని మండిపడ్డారు.

## అభివృద్ధి, ప్రగతివైపు

# తెలంగాణ అడుగులు

మొదటిపేజీ తరువాయి

ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. 25.35 లక్షల మంది రైతులకు ప్రయోజనం కల్పించామని, ఎకరానికి రూ.12 వేల చొప్పున రైతులకు అందిస్తున్నామని, రైతు నేస్తం అమలు చేస్తున్నామని, వరికి రూ.500 చొప్పున బోనస్ ఇస్తున్నామని, రైతుల కోసం వ్యవసాయ కమిషన్ ఏర్పాటు చేశామన్నారు. గేమ్‌ఛేంజర్‌గా మహాలక్ష్మి పథకం నిలిచిందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణి కల్పిస్తున్నామని జిష్ణుదేవ్ వర్మ వివరించారు. ఘనమైన సంస్కృతి నిలయం తెలంగాణ అని అన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రైతుల అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకున్నామని చెప్పారు. ప్రజల కోసం గద్దర్, అంజయ్య వంటి ఎందరో కృషి చేశారన్నారు. జననీ జయకేతనం రాష్ట్ర గీతంగా చేసుకున్నామని తెలిపారు. సామాజిక న్యాయం, అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరించుకున్నామన్నారు. తెలంగాణ ప్రజల కలల సాకారానికే ఈ బడ్జెట్ అని అన్నారు. ప్రజలే కేంద్రంగా పాలన కొనసాగుతోందని గవర్నర్ వెల్లడిరచారు. ల్గతులకు మద్దతివ్వడం, వారిని శక్తిమంతులుగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. దేశంలోనే ధాన్యం పండిస్తున్న రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. రైతులకు రుణమాఫీ చేశామని.. ఇదే రైతుల పట్ల చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. 23.35 లక్షల మంది రైతులకు ప్రయోజనం కల్పించామని తెలిపారు.

ప్రజలే కేంద్రంగా పాలన సాగుతోందని, రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రైతులు, మహిళలు, యువతకు అన్ని విధాలా సహకారం అందిస్తామని చెప్పారు. రైతుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, ఘనమైన సంస్కృతికి నిలయం తెలంగాణ అని పేర్కొన్నారు. తెలంగాణ

పురోగమించడమే కాదు.. రూపాంతరం చెందుతోందన్నారు. సమ్మిళిత, స్వయం సమృద్ధి, సాధికార తెలంగాణ విజన్‌తో పని చేస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి, సమృద్ధికి దిక్సూచిగా ఉండేలా తెలంగాణ నమూనా ఉండాలని, తెలంగాణ భౌగోళిక పాత్రమే కాదు.. ఒక భావోద్వేగమన్నారు. తెలంగాణ స్థిరత్వం, దృఢసంకల్పానికి గుర్తు అన్నారు.రైతుల స్వేదం, కష్టం మన ప్రజలను పోషిస్తోందన్నారు. 260లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తితో దేశంలోనే తెలంగాణ రికార్డు సృష్టించిందని తెలిపారు. ఇది మన రైతుల స్థిరత్వం, అంకిత భావానికి ఓ సాక్ష్యమన్నారు. రూ.2లక్షల పంట రుణమాఫీని అమలు చేస్తున్నట్లు గవర్నర్ పేర్కొన్నారు. ఇది ప్రభుత్వం చేసిన వాగ్దానాల నిర్దిష్ట కాల అమలుకు సాక్ష్యమన్నారు. రైతు భరోసా కింద నేరుగా ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు చెప్పారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు ద్వారా యువతకు సాధికారత లభిస్తోంది. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా అగ్రశ్రేణి శిక్షణ అందుతోంది. సివిల్ సర్వీసు పరీక్షల ఆశావహుల కోసం రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం తెచ్చాం. గతేడాది 55 వేల మందిగా పైగా యువత పభుత్వోద్యోగాలు పొందారు.

ఆరోగ్యశ్రీ పథకం కవరేజీ రూ.10 లక్షల వరకు పెంచాం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు బిల్లు ప్రతిపాదించాం. ఎస్సీ ఉపవర్గీకరణ కోసం బిల్లును ప్రవేశపెట్టనున్నామని గవర్నర్ అన్నారు. గవర్నర్ ప్రసంగం అనంతరం శాసనసభ గురువారానికి వాయిదా పడిరది. సమావేశాలకు ప్రతిపక్ష నేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు హాజరయ్యారు. గవర్నర్ ప్రసంగిస్తున్న సమయంలో విపక్ష సభ్యులు నిరసనలు వ్యక్తం చేశారు.

# మహిళాసాధికారిత టిడిపి పెటెంట్

మొదటిపేజీ తరువాయి

హక్కును తొలిసారి ఎన్టీఆర్ కల్పించారని గుర్తు చేశారు. 'తల్లి, చెల్లికి ఆస్తిలో వాటా ఇవ్వని వ్యక్తి గతంలో సీఎంగా ఉన్నారు. ఇచ్చిన ఆస్తిని కూడా వెనక్కి తీసుకునేందుకు కోర్టుకు వెళ్లారు. ప్రజలకు ఆదర్శంగా ఉండాల్సిన వ్యక్తే.. తల్లి, చెల్లికి ఆస్తిలో వాటా ఇవ్వలేదు. మా ప్రభుత్వ హయాంలో తొలిసారి విద్యా, ఉద్యోగాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాం అని చంద్రబాబు అన్నారు.. దీంతో వారు బాగా చదువుకున్నారు. ప్రస్తుతం మహిళలకే ఎదురుకట్నం ఇచ్చే పరిస్థితి వచ్చింది. ఆడబిడ్డ పుడితే రూ.5 వేలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశాం. స్థానిక సంస్థల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాం. డీలిమిటేషన్ పూర్తయితే సుమారు 75 మంది మహిళలు అసెంబ్లీకి వస్తారని అన్నారు. పసుపు, కుంకుమ కింద రూ.10 వేల చొప్పున రూ.9,689 కోట్లు ఇచ్చాం. మహిళలకు భద్రత, నమ్మకాన్ని కలిగించాం. తెలుదేశం పార్టీ.. తెలుగింటి ఆడపడుచుల పార్టీ. దీపం2 కింద 3 సిలిండర్లు ఉచితంగా ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. డ్వాక్రాలో మహిళలు రూపాయి పొదుపు చేస్తే నేనూ రూపాయి ఇచ్చాను. డ్వాక్రా సంఘాల మద్దతుతో 50 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం చేస్తాం. రాజధాని కోసం 29 వేల మంది రైతులు 34 వేల ఎకరాలు ఇచ్చారు. భూమి అంటే సెంటిమెంట్.. ఎవరూ ఇవ్వడానికి ఇష్టపడరు. ప్రపంచంలో ఎక్కడా జరగని విధంగా 34 వేల ఎకరాలు స్వచ్ఛందంగా ఇచ్చారు. అమరావతి బతికి ఉందంటే కారణం మహిళలు చూపించిన చొరవ, తెగువేనని అన్నారు. మహిళా సాధికారిత ప్రారంభం అయ్యింది టీడీపీతోనే అని చెప్పుకొచ్చారు. 1986లో మహిళలకు ఆస్తిలో సమాన హక్కులు ఇచ్చారన్నారు. మహిళా విద్యకు ఎంతో



ప్రాధాన్యం ఇచ్చామన్నారు. 1995లో మహిళా ఎంపవర్‌మెంట్ కోసం ఆలోచిస్తూ డ్వాక్రా ఉమెన్ ద్వారా ఎంపవర్ చేయాలని నిర్ణయించామన్నారు. విద్యా, ఉద్యోగాలు, రాజకీయాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇచ్చామని తెలిపారు. దీని వల్ల ఆడబిడ్డలు చదువుకున్నారని... వారు కూడా పని చేయడం ప్రారంభించారన్నారు. సూర్యకుమారి ఐఏఎస్... ఆమె 1996లో గ్రూప్ వన్ ఆఫీసర్‌గా సెలెక్ట్ అయ్యి ఈరోజు మహిళా శిశు సంక్షేమ శాఖా సెక్రెటరీగా పనిచేస్తున్నారన్నారు. ఆరోజు బెనిఫిషరీ ఈరోజు వారి కోసం పాలసీలు రూపొందిస్తున్నారని.. ఇది సజీవ సాక్ష్యమని చెప్పుకొచ్చారు. పుట్టిన అమ్మాయి భారం కాదు ఇంటికి మహాలక్ష్మి అన్నామని... వారి పేరుతో ఓ 5వేలు డిపాజిట్ చేయించామని తెలిపారు. మగపిల్లలు, ఆడపిల్లలకు తేడాలేదని ఆడపిల్లలకు సైకిళ్లు కొనిచ్చినట్లు చెప్పారు.స్పీకర్‌గా ప్రతిభా భారతికి అవకాశం ఇచ్చామన్నారు. 8 శాతంతో ప్రారంభమైన రాజకీయ రిజర్వేషన్లు స్థానిక సంస్థలలో 33 శాతం అయ్యిందన్నారు. ఆడవాళ్లు మగవాళ్ళకంటే తెలివైన వారని.. ఈ విషయం చాట్ జీపీటీని అడిగినా చెపుతుందన్నారు. అమెరికా లాంటి దేశంలో కూడా మహిళల్లో సమానత్వం లేదన్నారు. ఆర్టీసీలో ఆడ కండెక్టర్లు చాలా బాగా పనిచేస్తున్నారని కొనియాడారు. 65 లక్షల గ్యాస్ కనెక్షన్‌లు ఆడబిడ్డలకు ఇప్పించామన్నారు. దీపం 2 కింద మూడు సిలెండర్‌లు ఇస్తున్నామని.. డ్వాక్రా సంఘాలు లేని ఊరూ లేదు, ఇల్లు లేదన్నారు. 50 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం చేస్తామని మహిళల అండ ఉందనే ప్రకటించినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. అయిదు సంవత్సరాలు అమరావతి మహిళలు ఎంత విరోచితంగా పోరాడారని... వారు చేసిన తప్పేంటి అని అన్నారు. అమరావతి రాజధాని కోసం 29 వేల మంది రైతులు 30 వేల ఎకరాల భూమి రాజధాని కట్టుకోవడానికి ల్యాండ్ పూలింగ్ కింద ఇచ్చారన్నారు. వాలంటరీగా వచ్చి భూములు ఇచ్చారని.. డెవలెప్మెంట్ చేశాక తిరిగి ప్లాట్‌లు ఇస్తామన్నామని తెలిపారు. ఎక్కడా జరగని ఇలాంటి గొప్ప ప్రయోగం చేస్తే మూడు రాజధానులు అని మూడు ముక్కలు ఆట ఆడారని మండిపడ్డారు. ఇదే అసెంబ్లీలో సమావేశాలు పెట్టి ఈ అసెంబ్లీకి భూమి ఇచ్చిన వ్యక్తులను హింసించారన్నారు. ఇదెక్కడి న్యాయం వాళ్ల భూమి మీద మనం కుర్చున్నామని.. వాళ్ల భూమి మీద మనం పరిపాలిస్తున్నామన్నారు. అయిదే సంవత్సరాలు వారు వీర వనితల్లా పోరాడారని కొనియాడారు. వారి ఇళ్లపై, బాత్ రూంలపై డ్రోన్‌లు ఎగరేస్తే అప్పటి పాలకులను ఏమనాలంటూ అయ్యారు. న్యాయస్థానం టూ దేవస్థానం పాదయాత్ర చేస్తే వారికి భోజనం చేయడానికి హాలు ఇవ్వకుండా చేస్తే రోడ్డుపై భోజనాలు చేశారన్నారు. మహిళలు చూపిన చొరవవల్లే అమారావతి బ్రతికిందన్నారు. నేడు మరలా ఇక్కడ వారి త్యాగం మూలంగానే సమావేశాలు పెట్టుకోగలుగుతున్నామని.. అమరావతి చరిత్రలో వారి త్యాగం నిలిచిపోతుందని సీఎం చంద్రబాబు వెల్లడిరచారు.

## రోజులపాటు అసెంబ్లీ జరపాలి

హైదరాబాద్, ప్రభాత సూర్యుడు:

కనీసం 20 రోజులు అసెంబ్లీ నడపాలని బీఏసీలో డిమాండ్ చేశామని బిఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్‌రావు తెలిపారు. బీఏసీ సమావేశం తర్వాత మీడియాతో నిర్వహించిన చిట్ చాట్‌లో మాజీ మంత్రి మాట్లాడుతూ.. ప్రశ్నా పత్రాలు లీక్ అయినట్లు.. అసెంబ్లీ బిజినెస్ ముందే లీక్ అవటంపై అభ్యంతరం తెలిపామన్నారు. ప్రతిపక్షాలకు మైక్ ఇవ్వొద్దని సీఎం స్వయంగా స్పీకర్‌ను బుల్డోజ్ చేస్తున్న విషయాన్ని బీఏసీలో లేవనెత్తామని తెలిపారు. సంఖ్యా బలాన్ని బట్టి బీఆర్ఎస్‌కు సభలో సమయం ఇవ్వాలని కోరామన్నారు. తమ విజ్ఞప్తికి అంగీకారం తెలిపారన్నారు. రైతాంగ సమస్యలు, తాగు సాగు నీటి సమస్యలపై చర్చించాలని కోరామని.. వివిధ ప్రాజక్టులు కూలిపోవటంపై అసెంబ్లీలో చర్చించాలని డిమాండ్ చేశామన్నారు. మంత్రులు సభకు ప్రిపేర్ అయ్యి రావాలని కోరామన్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల అభివృద్ధికి స్పీకర్ చొరవ తీసుకుని నిధులు ఇప్పించాలని కోరినట్లు చెప్పారు. నదీ జలాల వినియోగంలో విఫలం రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని బీఏసీలో చెప్పామన్నారు. ఏపీ నీళ్ళు తరలించుకుపోతుంటే రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూసిందని విమర్శించారు. బిల్లులు చెల్లింపుకు 20 శాతం కమిషన్ విషయాన్ని అసెంబ్లీలో చర్చించాలని కోరినట్లు తెలిపారు. ఆరు గ్యారంటీలు అమలు చేయకపోవటం చర్చించాలని, బార్స్, వైన్స్, బెల్ట్ షాపులు పెంచటంపై చర్చించాలని కోరినట్లు చెప్పారు. ఎల్ఆర్ఎస్ ఉచిత హామీపై చర్చ జరపాలని డిమాండ్ చేశామన్నారుర. కాళేశ్వరం ప్రాజెక్టును కూలిన పిల్లర్‌ను కావాలనే నిర్లక్ష్యం చేస్తున్నారని బీఏసీలో చెప్పామన్నారు.

13.03.2025 గురువారం
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక

# గవర్నర్‌కు కేటీఆర్ తక్షణమే క్షమాపణ చెప్పాలి

**పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్**

హైదరాబాద్, ప్రభాత సూర్యుడు:



కేటీఆర్ కామెంట్స్ కి టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కౌంటర్ ఇచ్చారు. గవర్నర్ ప్రసంగాన్ని అవమాన పరిచే విదంగా కేటీఆర్ మాట్లాడ్డం ఆయన అహంకారానికి పరాకాష్ట. అధికారం పోయి రోడ్డు మీద పడ్డా కూడా కేటిఆర్ కు అహంకారం పోలేదు. గవర్నర్కు కేటీఆర్ తక్షణమే క్షమాపణ చెప్పాలి. గవర్నర్లను అవమానించిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీది. కాంగ్రెస్ తల్లి, రాహుల్ గాంధీ తండ్రి విగ్రహాలను ప్యాక్ చేస్తామంటూ కేటీఆర్ అహంకారంతో మాట్లాడుతున్నారు. దమ్ముంటే విగ్రహాలపై చేయి వేసి చూడు కేటీఆర్. కాంగ్రెస్ కార్యకర్తలు బట్టలూడదీసి కొడతారు. రెచ్చగొట్టే మాటలు మాట్లాడి కాంగ్రెస్ కార్యకర్తల సహనాన్ని పరీక్షించొద్దు. రైతు రుణ మాఫీ లెక్కలు తెలియకుండా కేటీఆర్ అవాస్తవాలు మాట్లాడుతున్నారు. కేటీఆర్ క్షేత్రస్థాయిలో పర్యటిస్తే కాంగ్రెస్ ప్రభుత్వ పథకాల అమలు తీరు తెలుస్తుంది. కేసిఆర్ కుటుంబం గొప్పగా చెప్పుకుంటున్న కాళేశ్వరం, మేడిగడ్డ నాణ్యత ఏంటో బయపడినా మళ్లీ వాటి గురించి మాట్లాడడం కేటీఆర్ దిగజారుడుతనానికి నిదర్శనం.

కేసిఆర్ కుటుంబం అవినీతికి కాళేశ్వరం ఒక ఏటీఎంలా ఉపయోగపడిరది. కులగణనలలో తప్పుడు లెక్కలు చెబుతున్నామని అంటున్న మీరు సమగ్ర కుటుంబ సర్వే వివరాలను పదేళ్లుగా అధికారంలో ఉన్న ఎందుకు బహిర్గతం చేయలేదు..? కేసిఆర్ ఇప్పటికైనా ప్రతి పక్షనేతగా అసెంబ్లీకి రావడాన్ని స్వాగతిస్తున్నాం. ప్రతిపక్ష నేతగా కేసిఆర్ అసెంబ్లీ హాజరై ... ప్రభుత్వానికి సలహాలు సూచనలు చేస్తే బెటర్. రైతు ఆత్మహత్యల గురించి కేటీఆర్ మాట్లాడటానికి సిగ్గుండాలి, బిఆర్ఎస్ పాలనలో దేశంలోనే రైతు ఆత్మహత్యలలో తెలంగాణ రెండో స్థానంలో ఉండేది. బిఆర్ఎస్ పాలనలో రైతన్నలు వరికుప్పల మీద పడి చనిపోయిన ఘటనలు ఇంకా కళ్ళముందే కదలడుతున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో కేసిఆర్ కుటుంబం లక్ష కోట్లు దండుకుంది. కుల గణన సర్వేలో పాల్గొనకుండా సర్వేను తప్పు పట్టే అర్హత కేటీఆర్ కు లేదు. చారిత్రాత్మక నిర్ణయాలైన కుల గణన ,ఎస్సీ వర్గీకరణ చేసినందుకు అభినందించాల్సింది పోయి విమర్శలు చేయడానికి సిగ్గుండాలని అన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ముందుకు సాగుతోంది. పదేళ్ల పాలనలో 7 లక్షల కోట్ల అప్పు చేసిన సన్నాసులు ఎవరో ఒకసారి ఆత్మ విమర్శ చేసుకో కేటీఆర్. మీరు చేసిన అప్పులకే వడ్డీలు చెల్లించడానికి మళ్లీ అప్పులు చేయాల్సిన దుస్థితి దాపురించింది. అప్పుల గురించి కేటీఆర్ మాట్లాడటం ఆయన అహంకారానికి పరాకాష్ట. వరంగల్ డిక్లరేషన్ హామీకి కట్టుబడి రైతు రుణ మాఫీ చేసాము, రైతు భరోసా ఇస్తున్నాం, కాంగ్రెస్ రైతుల ప్రభుత్వం అని నిరూపించుకున్నాం. ఏడాదిలో చరిత్రలో నిలిచిపోయే కుల గణన, ఎస్సీ వర్గీకరణ చేశాం. ఏడాదిలో 55 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చాం. పదేళ్లలో కార్పొరేషన్ల ను పట్టించుకున్న పాపనపోలేదని అన్నారు.

# క్యాబినెట్‌లోకి రాములమ్మ?

హైదరాబాద్, ప్రభాత సూర్యుడు:



కాంగ్రెస్ ఎమ్మెల్సీగా అనూహ్యంగా విజయశాంతి పేరును తెరమీదకు తెచ్చింది కాంగ్రెస్ అధిష్ఠానం. ప్రకటించిన మూడు పేర్లలో అద్దంకి దయాకర్ మినహా శంకర్ నాయక్, విజయశాంతి పేర్లు ఉంటాయని ఎవరూ పెద్దగా ఎక్స్‌పెక్ట్ చేయలేదు. కానీ హఠాత్తుగా రాములమ్మను రంగంలోకి దించడం వెనుక కాంగ్రెస్ మాస్టర్ ప్లాన్ వేసిందంటున్నారు. బీఆర్ఎస్‌లో కీలకంగా ఉన్న కల్వకుంట్ల కవితకు దీటుగా ఉండే మహిళానేతగా విజయశాంతిని ప్రొజెక్ట్ చేయబోతోందట కాంగ్రెస్. అటు మండలిలో..ఇటు ప్రజాక్షేత్రంలో కవితను సమర్థవంతంగా విజయశాంతి ఎదుర్కొంటారన్న భావిస్తున్నారట కాంగ్రెస్ నేతలు. 2023 డిసెంబర్‌లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి విజయశాంతి సైలెంట్‌గా ఉంటున్నారు.ఓ రకంగా రాజకీయాలకు అంటీ ముట్టనట్లు వ్యవహరిస్తూ వస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నా.. అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఆమె పెద్దగా యాక్టీవ్‌గా లేరనే చెప్పాలి. అప్పుడప్పుడు పలు అంశాలపై ట్వీట్స్ చేయడం తప్పితే పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనడమే మానేశారు రాములమ్మ. ఇదిగో ఇలాంటి సమయంలోనే అనూహ్యంగా ఎమ్మెల్సీగా విజయశాంతి పేరును కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించడం ఆసక్తికరంగా మారింది.అయితే అంతా అనుకుంటున్నట్లు కాంగ్రెస్ పార్టీ విజయశాంతిని హఠాత్తుగా ఏమి రంగంలోకి ఏమీ దింపలేదని తెలుస్తోంది. పక్కా ప్రణాళికతో, ముందు చూపుతోనే రాములమ్మను తెరపైకి తీసుకువచ్చారని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీలో కేసీఆర్ కూతురు కవిత చాలా కీలకంగా వ్యవహరిస్తున్నారు.అన్ని రాజకీయ అంశాల్లో తనదైన స్టైల్లో స్పందిస్తున్నారు. మరీ ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను మండలి నుంచి మొదలు అన్ని సందర్భాల్లో తీవ్రస్థాయిలో ఎండగడుతూ వస్తున్నారు. శాసనమండలిలో కవిత లేవనెత్తే అంశాలపై అధికార పక్షం సమర్థవంతంగా స్పందించడం లేదన్న టాక్ వినిపిస్తోంది. అందుకే కవితకు దీటుగా ఉండే మహిళా నేత అవసరం ఉందని గుర్తించిన కాంగ్రెస్ పార్టీ విజయశాంతిని తెరపైకి తీసుకొచ్చిందని అంటున్నారు.శాసనమండలిలో కవిత ఇప్పటికే ఎమ్మెల్సీగా ఉండగా..ఇప్పుడు విజయశాంతి కూడా ఎమ్మెల్సీగా మండలిలో అడుగుపెట్టబోతున్నారు. దీంతో ఇకపై మండలిలో అధికార, ప్రతిపక్షాల మధ్య జరిగే చర్చలు రసవత్తరంగా మారనున్నాయని భావిస్తున్నారు. మండలిలోనే కాకుండా రాజకీయంగా పలు అంశాల్లోనూ కవితను రాములమ్మ దీటుగా ఎదుర్కొని, అన్ని విషయాలలో సమర్థవంతంగా సమాధానం చెబుతారని అంచనా వేస్తున్నారు.ప్రభుత్వ వైపల్యాలను ఎండగట్టే సమయంలో, విమర్శలు చేయడంలోనూ కవితను ఎదుర్కోవడంలో విజయశాంతి వాక్చాతుర్యం పనిచేస్తుందని కాంగ్రెస్ నేతలు ఎక్స్ పెక్ట్ చేస్తున్నారు. అంతేకాదు గతంలో బీఆర్ఎస్‌లో కేసీఆర్‌తో కలిసి పని చేసిన రాములమ్మ .. గులాబీ పార్టీని కూడా అన్ని అంశాల్లో కార్నర్ చేయడంలో సక్సెస్ అవుతారని అంచనా వేస్తున్నారు.కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులను రాజకీయంగా దీటుగా విమర్శించే మహిళా నేతగా రాములమ్మను క్యాబినెట్‌లోకి తీసుకునే అవకాశం లేకపోలేదని టాక్ గాంధీభవన్ వర్గాల్లో వినిపిస్తోంది. అయితే అసెంబ్లీ ఎన్నికలకు ముందు రాములమ్మను పార్టీలో చేర్చుకున్నప్పుడు ఎమ్మెల్సీ ఇస్తామని హామీ ఇచ్చారట హస్తం పార్టీ పెద్దలు. అటు హామీని అమలు చేయడంతో పాటు ఇటు ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ మీద బాణాలు ఎక్కుపెట్టేందుకు రాములమ్మ వాక్చాతుర్యం పనికొస్తుందని భావించారట కాంగ్రెస్ నేతలు. విజయశాంతి బీఆర్ఎస్‌ను ఎంతవరకు కార్నర్ చేయగలుగుతారో చూడాలి మరి.

## ఇందిరమ్మ ఇళ్లల్లో నాణ్యత లేదు

నల్గొండ , ప్రభాత సూర్యుడు:

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టింది. ఇందులో భాగంగానే ప్రతి నియోజకవర్గానికి 3,000 ఇళ్లను కేటాయించింది. అయితే కొన్ని జిల్లా కేంద్రాల్లోని కలెక్టర్ కార్యాలయ ఆవరణలోనే ఇందిరమ్మ ఇల్లు మోడల్ హౌస్ లను నిర్మించారు. గృహ నిర్మాణ శాఖ అధికారుల పర్యవేక్షణలో ఇందిరమ్మ ఇళ్ల మోడల్ హౌస్ నిర్మాణం జరిగింది. తాజాగా.. మూడు రోజుల కిందట.. నల్లగొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో నిర్మించిన మోడల్ ఇందిరమ్మ ఇళ్లను మంత్రులు కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి ప్రారంభించారు. అయితే ఇళ్ల నిర్మాణంలో నాణ్యతలేమి కొట్టి వచ్చినట్టు కనిపిస్తుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగమ వర్షిత్ రెడ్డి ఆరోపించారు. ఇందిరమ్మ ఇళ్ళను పరిశీలించి ఇంటి నిర్మాణంలో అప్పుడే కూలిపోయిన మెట్లను చూపిస్తూ సోషల్ మీడియాలో వీడియోలు విడుదల చేశారు. ఈ వీడియో నల్గొండ జిల్లా సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతుంది.

# రైతుల వెన్నంటే రాష్ట్ర ప్రభుత్వం

**గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ**

హైదరాబాద్, ప్రభాత సూర్యుడు:



రైతు,యువత,మహిళ సాధికారతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పేర్కొన్నారు. వెనుకబడిన వర్గాల కు సరైన ప్రాతినిధ్యం కల్పన కోసం ప్రభుత్వం పని చేస్తుందన్నారు. రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. బుధవారం గవర్నర్ ఉమ్మడి సభలను ఉద్దేశించి ప్రసంగించారు. అంతకుముందు గవర్నర్ ని స్పీకర్ మండలి చైర్మన్ సీఎం సహా పలువురు మంత్రులు స్వాగతం పలికారు. సభలో ప్రసంగించిన గవర్నర్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు.రైతులకు తమ ప్రభుత్వం వెన్నంటి ఉంటుందని అన్నారు. దీంతో పాటు రైతు కూలీలకు సైతం దన్నుగా నిలుస్తుందని చెప్పారు.తెలంగాణ ఇప్పటికే అభివృద్ధి చెందిన రాష్ట్రంగా రూపాంతరం చెందుతుందని అన్నారు.మహిళ శక్తి ని గుర్తించిన ప్రభుత్వం వారికి చేయూత ను అందించేందుకు అన్ని విధాలా కృషి చేస్తుందన్నారు. కాగా యువత కోసం అనేక కార్యక్రమాలు చేపట్టిందని గవర్నర్ తెలిపారు.నైపుణ్యత పెంపొందించేందుకు స్కిల్ వర్సిటీ సహా పలు సంస్థలను ఏర్పాటు చేసిందన్నారు.వైద్య,విద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. దేశం మొత్తం తెలంగాణ వైపు చూసే విధంగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. హైదరాబాద్ ను ఆవిష్కరణల కేంద్రంగా తీర్చిద్దామని అన్నారు . కాగా శాసనసభ సమావేశాలకు ప్రతిపక్ష నేత కేసీఆర్ హాజరయ్యారు. సమావేశాల ప్రారంభానికి ముందు తన పార్టీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలతో సమావేశమయ్యారు.

## వికలాంగులకు ఇంటి స్థలం మూడు ఎకరాల సాగుభూమి ఇవ్వాలి

**ఆఫీసుల చుట్టూ తిరిగిన కరుణించని అధికారులు.**

బద్వేలు, ప్రభాత సూర్యుడు:

సరైన సహకారం లేక నిర్భాగ్యులైన దుర్భర జీవితం గడుపుతున్న వికలాంగులకు ఇంటి పట్టాలు సాగు భూములు ఇవ్వలేని అధికారుల వైఖరి మార్చుకోకపోతే చరిత్ర హీనులు అవుతారని వికలాంగుల ఇండ్ల స్థలాల సాధన సమితి అధ్యక్ష కార్యదర్శులు పేర్కొన్నారు. బుధవారం బుధవారం బద్వేల్ ఆర్డీవో కార్యాలయం ముందు ఇంటి స్థలాలు సాగు భూములు ఇవ్వాలని నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వికలాంగులు ఎన్నో స్థానాల పోరాట సమితి అధ్యక్ష కార్యదర్శులు ఎం రమణ షేక్ కదిరుల్ల, నాయకులు మురళి వెంకటసుబ్బయ్య ప్రసన్న ఖాదర్ బాషా గురయ్యలు మాట్లాడుతూ గత ప్రభుత్వం నుండి ఇప్పటివరకు మాకు ఇంటి స్థలాలు సాగు భూములు కేటాయించండి అని కార్యాలను చుట్టూ అధికారాల చుట్టూ ప్రదర్శనలు చేసిన మా గోడును పట్టించుకోకపోవడం శోషనీయమని వారు పేర్కొన్నారు. గత సంవత్సరం సెప్టెంబర్ 17న ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా చేసి 400 50 పై సిలువ అప్లికేషన్లు అప్పుడు ఏఓ గారికి ఇచ్చామని వాటిపైన ఇప్పటికీ అధికారులకు స్పందన లేకపోవడం అన్యాయమని వారు ఆవేదన వ్యక్తపరిచారు. ఇప్పటికైనా ఆర్డీవో గారు చొరవ తీసుకొని మేము పెట్టిన అప్లికేషన్లకు వెంటనే ఎంక్వయిరీ జరిపి మాకు ఇంటి స్థలాలు సాగుభూములు ఇవ్వాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయిలో చత్తా చాటిన గిరి పుత్రుడు

**ఘనంగా సన్మానించిన మణుగూరు నేతాజీ వాకర్స్ టీమ్.**

మణుగూరు, ప్రభాత సూర్యుడు:

జాతీయ స్థాయి అథ్లెటిక్ క్రీడాకారుడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం మారాయి గూడెం గ్రామానికి చెందిన అపక సతీష్ కి కర్నాటక రాష్ట్రంలోని బెంగుళూరు లో మార్చి 4 నుండి 9 వరకు మాస్టర్స్ అథ్లెటిక్స్ పెడరేషన్ ఆఫ్ ఇండియా ( ఓంఈఐ ) ఆధ్వర్యంలో నిర్వహించిన రన్నింగ్ పోటీలో 100 మీటర్ల రన్నింగ్ విభాగంలో మూడవ స్థాయిలో నిలిచి కాంస్య పతకం గెలిపొందడం జరిగింది.

మణుగూరు కి చెందిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ వాకర్స్ టీమ్ సభ్యులు ఫిబ్రవరి 23 న అపక సతీష్ ఆర్థిక పరిస్థితి తెలుసుకొని బెంగుళూరు వెళ్ళడానికి 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించినందుకు గాను కృతజ్ఞతతో మణుగూరు వచ్చి వారిని కలవడం జరిగింది. ఈ సందర్భంగా నేతాజీ వాకర్స్ టీమ్ సభ్యులు శ్రీ భార్గవ ఆటోమొబైల్స్ హీరో షో రూమ్ అధినేత ఔ. విజయ భాస్కర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ రావులపల్లి రామమూర్తి, ఃఖీూ సీనియర్ నాయకులు తాళ్లపల్లి యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో అపక సతీష్ కి పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించడం జరిగింది.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అపక సతీష్ మన ప్రాంతం నుండి జాతీయ స్థాయి పోటీలో పాల్గొని వేలాది మందిలో మూడవ స్థానంలో కాంస్య పతకం గెలవడం చాలా గర్వంగా ఉందని ,ఇటువంటి పేద యువకులను ప్రోత్సహించడం మన అందరి బాధ్యత అని అన్నారు. భవిష్యత్ లో జరిగే ఇంటర్నేషనల్ పోటీలకు సెలక్ట్ కావడం చాలా సంతోషంగా ఉందని, అక్కడ కూడా పాల్గొని మరిన్ని పథకాలు సాధించి మన ప్రాంతానికి,మన జిల్లాకు,మన రాష్టానికి,దేశానికీ మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అపక సతీష్ కి నేతాజీ వాకర్స్ టీమ్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలియజేసారు.



ఈ కార్యక్రమంలో నేతాజీ వాకర్స్ టీమ్ సభ్యులు సామ శ్రీనివాసరెడ్డి, వడ్డాణం రమేష్,జొన్నలగడ్డ వెంకటేశ్వరావు,శంకర్ రెడ్డి,వాగబోయిన నాగేశ్వరరావు,శంకర్,వంగా సంతోష్,కాంపాటి ప్రసాద్,కొరిమిల్ల శ్రీనివాస్,కనుకు రమేష్,ఆర్, సుమన్,రామిరెడ్డి,అలవాల రాంబాబు,అమర కిరణ్,కాంట్రాక్టర్ రామకృష్ణ, బాబురావు,నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# 25యధేచ్ఛగా ఇసుకను తవ్వేస్తున్నారు


**పట్టించుకోని రెవిన్యూ అధికారులు**

ములుగు, ప్రభాత సూర్యుడు:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నీరు పేద కుటుంబాలకు ఇండ్ల కోసం వాగులోనుండి ఇసుకను ఎలాంటి అనుమతులు లేకుండా రైతులకు మిర్చి కల్లాలకు గాని, నూతన ఇండ్లకు తోలుకోవచ్చని ఆదేశించింది. కొంతమంది దీనిని ఆసరాగా చేసుకుని యూనియన్ పేరుతో ఇష్టారాజ్యంగా పగలు రాత్రి అనే తేడా లేకుండా హనుమంతు వాగును తవ్వేస్తున్నారు.జిల్లాలోని కన్నాయిగూడెం మండలం బుట్టయిగూడెం గ్రామంలో కొద్దిరోజుల క్రితం ట్రాక్టర్ల యజమానులు, డ్రైవర్ల యూనియన్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. యూనియన్ ఉంటే ఇసుక పుష్కలంగా తవ్వుకోవచ్చని, అంతేకాకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తుండగా ఎవరైనా ప్రశ్నిస్తే మాకు యూనియన్ ఉందని అధ్యక్షుడు పేరు చెప్పి, విచ్చలవిడిగా రవాణా చేసుకోవచ్చనే దిశగా అక్రమార్కులు ఆలోచిస్తున్నారు. రెవెన్యూ అధికారుల సపోర్ట్ దండిగా ఉండడంతో రెచ్చిపోతున్న ఇసుక అక్రమార్కులు ఒక్క ఇసుక లోడ్ ట్రాక్టర్ కు 1200 రూపాయలు తీసుకుంటున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రెవిన్యూ అధికారుల కళ్ళముందే ఇంత జరుగుతున్న వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలమవుతున్నారని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఈ ఇసుక రవాణా అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## పవన్ ఫ్యాన్స్ జగ్గారెడ్డికి సపోర్ట్ చేస్తారా

మెదక్, ప్రభాత సూర్యుడు:



సంగారెడ్డికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి నటనా రంగంలోకి అడుగు పెడుతున్నారు. త్వరలోనే తాను సినిమా రంగంలోకి వస్తున్నానని జగ్గారెడ్డి స్వయంగా ప్రకటించారు. ఓ ప్రేమ కథలో తాను ప్రధాన పాత్ర పోషిస్తున్నట్లుగా చెప్పారు. నా ఒరిజనల్ క్యారెక్టర్ కు సినిమాలోని రోల్ అద్దం పట్టేలా ఉంటుదని అందుకే సినిమాలో నటిస్తున్నానని తెలిపారు. పీసీసీ, సిఎం ల అనుమతి తీసుకుంటానన్నారు. అయితే ఈ సినిమా స్టోరీని ఇంత వరకూ వినలేదని.. ఈ ఉగాదికి సినిమా స్టోరీ వింటానన్నారు. వచ్చే ఉగాదికి సినిమా విడుదల కానుందని ముహూర్తం ఖరారు చేశారు. ఈ సినిమాను ఎవరు తీస్తున్నారు.. దర్శకుడు ఎవరు అన్నది జగ్గారెడ్డి చెప్పలేదు కానీ.. ఒక వ్యక్తి కలిసి.. నా క్యారెక్టర్ కు తగ్గట్టుగా క్యారెక్టర్ ఉన్న సినిమా ఉందని చెప్పాడన్నారు. సినిమాలో నటించమని అడిగారన్నారు. ఇంటర్వల్ ముందు మొదలయ్యే పాత్ర, సినిమా చివరి వరకు ఉంటుందన్నారు. జగ్గారెడ్డి సీనియర్ నేత. బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ ఇలా పలు పార్టీల్లో పని చేశారు. ఇటీవల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచినా ఆయన ఓడిపోయారు. గెలిచి ఉంటే తనకు మంత్రి పదవి వచ్చేదని ఆయన ఫీలవుతున్నారు. తాజాగా ఎమ్మెల్సీ పదవి కోసం ఆయన గట్టిగానే ప్రయత్నించినట్లుగా తెలుస్తోంది. అయితే జగ్గారెడ్డి మాత్రం తనకు ఎమ్మెల్సీ కోసం ప్రయత్నించలేదని జెట్టి కుసుమకుమార్ కోసం ప్రయత్నించానని చెబుతున్నారు. పార్టీలో ఆయనకు పెద్దగా పని లేదు.. ప్రభుత్వంలోనూ ఆయనకు ఎలాంటి పదవి లభించలేదు. దాంతో రాజకీయంగా ఖాళీగా ఉన్నారు. ఈ క్రమంలో ఆయన సినిమా రంగంపై అదీ కూడా నటనా రంగంపై దృష్టి పెట్టడం కాంగ్రె?స వర్గాలను ఆశ్చర్యపరుస్తున్నాయి. జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ గతంలో తనకు జగ్గారెడ్డి అంటే చాలా ఇష్టమని చెప్పారు. ఆయన స్ట్రెయిట్ రాజకీయాలు చేస్తారన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో దాడులు చేస్తున్నారని తెలిసినా సరే జగ్గారెడ్డి సమైక్యవాదం వినిపించారు. అందుకే ఒక మాట మీద నిలబడే నాయకుడు అని ఆయనను పవన్ అభినందించేవారు. ఇప్పుడు నేరుగా జగ్గారెడ్డి సినిమాల్లోకే ఎంట్రీ ఇస్తున్నారు. ఆయనకు పవన్ కల్యాణ్ ఫ్యాన్స్ అండగా నిలిచే అవకాశం ఉంది. సినీ ఇండస్ట్రీలో రామిరెడ్డి తర్వాత ఆ స్థాయి కటౌట్ ఉన్న విలన్ ఇప్పటి వరకూ లేరని .. సినీ ప్రేమికులు చెబుతూంటారు. ఇప్పుడు జగ్గారెడ్డి తన మొదటి సినిమాలో బలమైన ముద్ర వేస్తే.. చాలా సులువుగా ఆయన టాలీవుడ్ లో డిమాండ్ ఉన్న నటుడిగా మారే అవకాశం ఉంది. అయితే ఇది తన క్యారెక్టర్ కు దగ్గరగా ఉంది కాబట్టే అంగీకరించానని పూర్తి స్థాయిలో నటుడిగా మారే ఉద్దేశం లేదని జగ్గారెడ్డి అనుచరులకు చెబుతున్నారు. అయితే రాజకీయాలపై పూర్తిగా విముఖంగా ఉన్న ఆయన .. వారసులను ఇప్పటికే ప్రజల్లోకి పంపుతున్నారు. ఇక సినిమాలపై దృష్టి పెడతారేమో చూడాల్సి ఉంది.

## విగ్రహాల చోరీ కేసులో ఇద్దరు మహిళలు అరెస్టు

హైదరాబాద్, ప్రభాత సూర్యుడు:

పంచలోహ విగ్రహాలను ఓ ఇద్దరు మహిళలు చోరీ చేశారు. ఈ విగ్రహాల చోరీ కేసును ఎస్ఆర్ నగర్ పోలీసులు 48 గంటల్లోనే ఛేదించారు. భక్తుల రూపంలో వచ్చిన ఇద్దరు మహిళలు తమ మాటలతో అర్చకుడిని బోల్తా కొట్టించి దేవుళ్ళను ఎత్తుకెళ్లారు. సీసీటీవి పుటేజ్లో లభ్యమైన వీడియో దృశ్యాల ఆధారంగా దర్యాప్తు చేపట్టి ఆ మహిళా దొంగల్ని అరెస్ట్ చేసి వారి నుంచి పంచలోహ విగ్రహాలను స్వాధీనం చేసుకున్నారు. సమీపంలోని గురుమూర్తినగర్లోని శ్రీ వినాయక టెంపుల్కు ఈనెల 8వ తేదీ ఉదయం బంజారా హిల్స్ ఎన్బీటీ నగర్కు చెందిన స్వర్ణలత(29), పావని(26)లనే ఇద్దరు మహిళలు భక్తుల వేషంలో వచ్చారు. గర్భగుడిలో పూజలు చేసిన అర్చకుడు నవీన్ కుమార్ తీర్థ ప్రసాదాలను భక్తులకు పంచి పెడుతుండగా.. అదునుచూసి శివపార్వతుల పంచలోహ విగ్రహాలను స్వర్ణలత, పావని కాజేశారు. వెంట తెచ్చుకున్న చేతి సంచిలో పంచలోహ విగ్రహాలను వేసుకుని అక్కడి నుంచి ఉడాయించారు. కొద్ది సేపటి తర్వాత గర్భగుడిలోకి వెళ్లిన అర్చకుడికి అక్కడ దేవుళ్ళు కనిపించలేదు. ఆలయ ఈఓ నరేందర్ రెడ్డికి చెప్పగా ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేపట్టిన పోలీసులు గుడిలోని సీసీటీవి ఫుటేజ్ను పరిశీలించారు. ఇద్దరు మహిళలు భక్తుల్లా వచ్చి ఈ చోరీకి పాల్పడినట్లు గ్రహించారు. ఎన్బీటీ నగర్కు చెందిన స్వర్ణలత, పావనిలే చోరీకి పాల్పడినట్లు దర్యాప్తులో తేలడంతో మహిళలిద్దర్నీ అరెస్ట్ చేసి.. వారివద్ద నుంచి పంచలోహ శివపార్వతుల విగ్రహాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు.

## రైతుల కోసం మాట్లాడే హక్కు బీఆర్ఎస్‌కు లేదు

హైదరాబాద్, ప్రభాత సూర్యుడు:

కాంగ్రెస్ ప్రభుత్వం వెనుకబడిన వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తుంటే బి.ఆర్.ఎస్ కు మింగుదు పడటం లేదని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఎద్దేవా చేశారు. శాసనసభ ఆవరణలో మీడియా తో మాట్లాడిన ఆయన తమ నేత రాహుల్ గాంధీ వరంగల్ లో బీసీ డిక్లరేషన్ ను విడుదల చేసిన సందర్భంగా ఇచ్చిన హామీలను తమ ప్రభుత్వం నెరవేరుస్తుందని చెప్పారు.అధికారం కోసమే విపక్షాలు ప్రభుత్వాన్ని విమర్శించడం విడ్డూరామని అన్నారు.ప్రజా సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు.రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు బి.ఆర్.ఎస్ పార్టీకి లేదని అన్నారు.

13.03.2025 గురువారం
# ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు | జాతీయ తెలుగు దినపత్రిక



## ఎడిటోరియల్



### సురక్షిత మంచినీరు
# ఎండమావేనా

భూమి మీద వృక్షాలు, జంతువులు మానవాళి మనుగడకు, వాటి పెరుగుదలకు గాలి తరువాత ముఖ్యమైనది నీరు. ఇది ప్రకృతి సమస్త జీవులకు ప్రసాదించిన ఒక అపురూపమైన పదార్థం. ప్రకృతిలో ఉన్న సమస్త జీవులకు నీరు ప్రాణాధారం. తొలి జీవిపుట్టుక నీటితోనే జరిగింది. తాగునీరు అరుదైన వస్తువుగా మారింది. గ్రామాల్లో, పట్టణాల్లో నివసించే కోట్లాది ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు సరఫరా చేసే ప్రక్రియ సక్రమంగా నిర్వర్తించలేకపోతున్నాయి పలు దేశాలు. అధిక జనాభా కలిగిన భారతదేశం కూడా స్వచ్ఛమైన తాగు నీరు అందించలేకపోవడంతో అతిపెద్ద సమస్యగా రూపుదాల్చింది.దేశంలోని 80% జనాభా మంచినీళ్ల రూపంలో విషం తాగుతున్నారు. ఆ విషయాన్ని ఇండియన్ పార్లమెంట్ సాక్షిగా బయటపెట్టారు. దిగ్భ్రాంతి కలిగించేలా రాజ్యసభ చెప్పిన లెక్కల ప్రకారం దాదాపు భారతదేశ జనాభా విషపూరిత మంచినీళ్లు తాగుతున్నారు. అన్ని రాష్ట్రాల్లోని భూగర్భ జలాల్లో విషపూరిత లోహాలు అధికంగా ఉన్నట్లు వెల్లడిరచింది. దేశజనాభాలో 80 శాతానికి పైగా ప్రజలు భూమినుండి నీటిని పొందుతున్నారు. భూగర్భ జలాల్లో ప్రమాదకర లోహాలు నిర్దేశిత ప్రమాణాన్ని మించి ఉన్న నీళ్లను తాగుతున్నారని జల్ శక్తి మంత్రిత్వ శాఖ చెబుతోంది. తాగునీటి వనరులు కలుషితమై ఉన్న నివాస ప్రాంతాల సంఖ్యను రాజ్యసభ బయటపెట్టింది.ఆ నివేదిక ప్రకారం 671 ప్రాంతాలు ఫ్లోరైడ్, 814 ప్రాంతాలు ఆర్సెనిక్, 14,079 ప్రాంతాలు ఇనుము, 9,930 ప్రాంతాలు లవణీయత, 517 ప్రాంతాలు నైట్రేట్, 111 ప్రాంతాలు భారీ లోహాలతోఉన్న భూగర్భజలాలు ఉన్నాయని వివరించింది. భూగర్భ జలాల్లోని విషం నగరాల కంటే గ్రామాలలో చాలా తీవ్రంగా ఉంది. గ్రామాల్లో తాగునీటికి ప్రధాన వనరులు. చేతి పంపులు, బావులు, నదులు లేదా చెరువులు. సాధారణంగా గ్రామాల్లో ఈ నీటిని శుభ్రం చేయడానికి మార్గంలేదు. దీంతో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు విషపూరితమైన నీటిని తాగాల్సి వస్తోందని రాజ్యసభ వెల్లడిరచింది. ప్రభుత్వం జల్‌జీవన్ మిషన్‌ను ఆగస్టు 2019లో ప్రారంభించినట్లు లోక్‌సభకు తెలిపింది. దీని కింద 2024 నాటికి ప్రతి గ్రామీణ ఇంటికి కుళాయిల ద్వారా తాగునీరు సరఫరా చేయాలి. ప్రభుత్వం ఇచ్చిన డేటా ప్రకారం ఇప్పటివరకు 9.81 కోట్ల కుటుంబాలకు కుళాయి నీటిని సరఫరా చేస్తున్నారు. ఇది కాకుండా, అమృత్ 2.0 పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అక్టోబర్ 2021లో ప్రారంభించింది. దీనికింద వచ్చే 5 సంవత్సరాలలో అంటే 2026 నాటికి అన్ని నగరాలకు కుళాయి నీటిని సరఫరా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారని రాజ్యసభ వేదికగా ప్రభుత్వం చెబుతోంది. నీరు రాష్ట్రానికి సంబంధించిన అంశమని, ప్రజలకు తాగునీరు అందించాల్సిన బాధ్యత రాష్ట్రాలదేనని కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు వేదికగా తెలపడం గమనార్హం. అయితే కేంద్ర ప్రభుత్వం కూడా స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు అనేక పథకాలు అమలు చేస్తోందని వివరించింది.దేశవ్యాప్తంగా జనాభా తాగుతున్న విషపూరిత మంచి నీళ్ల గురించి రాజ్యసభ వేదికగా కేంద్రం చెప్పిన అంశాలు: 25 రాష్ట్రాల్లోని 209 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో లీటరుకు 0.01 మి.గ్రా కంటే ఎక్కువ ఆర్సెనిక్ ఉంటుంది. 29 రాష్ట్రాల్లోని 491 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో ఐరన్ లీటరుకు 1 మి.గ్రా కంటే ఎక్కువగా ఉంటుంది. 11 రాష్ట్రాల్లోని 29 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో కాడ్మియం లీటరుకు 0.003 మి.గ్రా కంటే ఎక్కువగా ఉంటుంది. 16 రాష్ట్రాల్లోని 62 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో క్రోమియం లీటరుకు 0.05 మి.గ్రా కంటే ఎక్కువగా ఉంటుంది. 18 రాష్ట్రాల్లోని 152 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో యురేనియం లీటరుకు 0.03 మి.గ్రా కంటే ఎక్కువగా ఉంటుంది. ఒక వ్యక్తి ప్రతిరోజూ సగటున 3 లీటర్ల నీరు తాగుతాడని సాధారణంగా నమ్ముతారు. ప్రభుత్వ పత్రాల ప్రకారం ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ కనీసం 2 లీటర్ల నీరు తాగాలి. మీరు ప్రతిరోజూ 2 లీటర్ల నీరు తాగితే, కొంత మొత్తంలో విషం శరీరంలోకి ప్రవేశిస్తుంది. భూగర్భ జలాల్లోని ఆర్సెనిక్, ఇనుము, సీసం, కాడ్మియం, క్రోమియం, యురేనియం నిర్దేశిత ప్రమాణం కంటే ఎక్కువగా ఉండటం వల్ల మన ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుంది. అధిక ఆర్సెనిక్ అంటే చర్మవ్యాధులు, క్యాన్సర్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది. అధిక ఇనుము అల్జీమర్స్, పార్కిన్సన్స్ వంటి నాడీ వ్యవస్థకు సంబంధించిన వ్యాధులను సూచిస్తుంది. నీటిలో అధిక మొత్తంలో సీసం మన నాడీ వ్యవస్థపై ప్రభావం చూపుతుంది. అధిక స్థాయి కాడ్మియం మూత్రపిండాల వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుందిఅధిక మొత్తంలో క్రోమియం చిన్న ప్రేగులలో వ్యాపించే హైపర్ప్లాసియాకు కారణమవుతుంది, ఇది కణితుల ప్రమాదాన్ని పెంచుతుంది. తాగే నీటిలో యురేనియం అధికంగా ఉండటం వల్ల కిడ్నీవ్యాధులు, క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. మొత్తం మీద విషపూరిత మంచినీళ్లు తాగుతూ దేశజనాభా అనారోగ్యానికి గురవుతున్నారు. ఫలితంగా అనారోగ్య భారత్ దిశగా పాలకులు దేశాన్ని తీసుకెళుతున్న పరిస్థితి నెలకొంది. అరవై శాతం దేశజనాభా నీళ్లు లేక నానాయాతనలు పడుతున్నారని, ప్యూరిఫైడ్ వాటర్ అందక ఏటా దాదాపు రెండు లక్షల మంది చనిపోతున్నారని గతంలో నీతిఆయోగ్ వెల్లడిరచింది. 2030 నాటికి ఇప్పుడు ఉన్న నీటికి రెండిరతల డిమాండ్ అవసరమవుతుందని అంచనా వేసింది.2030 నాటికి దేశ జనాభాలో 40 శాతం మందికి గొంతు తడుపుకోవడానికి నీళ్లే దొరకని పరిస్థితి వస్తుందని ‘కాంపోజిట్ వాటర్ మేనేజ్‌మెంట్ ఇండెక్స్ (సిడబ్ల్యుఎంఐ)’ రిపోర్ట్ కూడా గతంలో వెల్లడిరచింది. మూడేళ్ల క్రితం నాటి నివేదిక ప్రకారం నీళ్లకు సంబంధించి దేశం డేంజర్ జోన్‌లో ఉంది. ఈ సంక్షోభం నుంచి బయటపడటానికి ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని కోరింది. యుద్ధప్రాతిపాదికన వాటర్ రిసోర్సెస్ మేనేజ్‌మెంట్‌ను పక్కాగా అమలు చేయాలని సూచించింది. మంచినీళ్లు దొరక్కపోవడంతో చాలా మంది కలుషిత నీళ్లనే తమకు తెలిసిన పద్ధతిలో శుద్ధి చేసుకుని తాగుతున్నారు. దీంతో ప్రతి ఏడాది రెండు లక్షల మంది కలుషిత నీళ్లు తాగి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. అడుగంటిపోతున్న గ్రౌండ్ వాటర్‌ను సిడబ్ల్యుఎంఐ సీరియస్‌గా తీసుకుంది. గ్రౌండ్ వాటర్‌ను అదే విధంగా వ్యవసాయానికి అవసరమైన నీళ్లను పెంచుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేసింది.

# ఎండిన పోలాలకు నష్టపరిహారం ఇవ్వాలి


**యాదాద్రి భువనగిరి, ప్రభాత సూర్యుడు:**

వేసవి కాలం వస్తున్న సమయంలో పూర్తిగా భూగర్భ జలాలు అడుగంటి పోయాయి. చెరువులు ఎండిపోయాయి రైతులు కష్టాలు అన్ని ఇన్ని కావు, రైతులకు అండగా ఉండేందుకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రైతుల కోసం పోరుబాట కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండమడుగు నరసింహ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆయన నష్టపోయిన రైతులను పరామర్శించారు. వాగు చెరువు నుండి కాలువ ద్వారా మదీన చెరువును నింపాలి. ఎండిన పంటపోలాలకు ఎకరానికి రూ.30 వేలు ఇచ్చి రైతులను, కౌల్ రైతులను ఆదుకోవాలని అయన అన్నారు.

భువనగిరి మండలం వడపర్తి గ్రామంలోని వాగు చెరువు నుండి కాలు ద్వారా మదీన చెరువును నింపి రైతాంగానికి సాగునీరు, పశువులకు మేకల తాగునీరు అందించాలని, ఎండిన వరి పంట పొలాలకు ఎకరానికి రూ. 30 వేలు ఇచ్చి రైతులను, కౌల్ రైతులను ఆదుకోవాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

బుదవారం సిపిఎం పోరుబాటలో భాగంగా భువనగిరి మండలం హన్మాపురం గ్రామంలో సిపిఎం శాఖ ఆధ్వర్యంలో ఎండిపోయిన మదీనా చెరువును, వరి పొలాలను రైతులతో కలిసి పరిశీలన చేసినారు. ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ వడపర్తి గ్రామంలోని వాగు చెరువు నుండి కాలువ ద్వారా మదీన చెరువును నింపితే ఎండిపోయిన బోర్లలో నీళ్లు వచ్చి వరి పంట పొలాలకు ఉపయోగపడుతుందని, ఆవులు, గేదెలు, మేకలు, గొర్రెలు తాగడానికి నీరు కూడా దొరుకుతుందని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణం ఆచెరువును నింపాలని, ఆవులకు మేకలకు నీళ్ల తాగడానికి తొట్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసినారు. చాలామంది రైతులు అప్పులు తెచ్చి సాగు చేస్తే బోరుబావులు ఎండిపోయి పెద్ద ఎత్తున పొలాలు ఎండిపోతున్నాయి దీనితో అన్నదాత పుట్టెడు దుఃఖంలో ఉన్నారని ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికీ కొందరికి రుణమాఫీగాక, రైతు భరోసా అందక ఇబ్బందులు పడుతుంటే మరోపక్క వరి పొలాలు ఎండి ఏమి చేయాలో దిక్కుతోచని పరిస్థితులలో ఉన్నారని ఇప్పటికైనా ప్రభుత్వం రైతాంగానికి, కౌలు రైతులకు మేమున్నామని భరోసా కల్పించడానికి గ్రామాలలో అధికారులను పంపించి ఎండిపోయిన పంట పొలాలను పరిశీలన చేసి ఎకరానికి 30 వేల రూపాయలు ఇచ్చి ఆదుకోవాలని నర్సింహ కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ్మ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య పాల్గొని మాట్లాడగా శాఖా కార్యదర్శి మోటే ఎల్లయ్య, సభ్యులు తోటకూరి గణేష్, తోటకూరి నాగరాజు తోపాటు రైతులు ఎర్రబోయిన అంజయ్య, ఎర్రబోయిన మల్లయ్య, ఎర్రబోయిన ఐలయ్య, వడ్లకొండ బాలరాజు, ఎర్రబోయిన నర్సింహ, బండి నర్సింహ, మూడుగుల అంజయ్య, నాయిని బాలయ్య, దుర్గం సురేష్, దుర్గం శ్రీశైలం, ఎర్రబోయిన కిష్టయ్య, ఎర్రబోయిన మల్లయ్య, బుచ్చాల రాజు, గోమారి బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా ఇన్ ఫ్లుయెన్సర్ గా అమృత



**హైదరాబాద్, ప్రభాత సూర్యుడు:**

ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ప్రణయ్ హత్య కేసుకు సంబంధించి న్యాయస్థానం తుది తీర్పు వెల్లడిరచింది. 2018లో జరిగిన ఈ హత్యకు సంబంధించి మొత్తం 8 మందిని పోలీసులు నిందితులుగా గుర్తించారు. ఏ1 అయిన అమృత తండ్రి మారుతి రావు విచారణ జరుగుతుండగానే ఆత్మహత్య చేసుకున్నాడు. మిగతా ఏడుగురిలో ఏ2, హంతకుడు సుభాష్ శర్మకు ఉరిశిక్ష పడిరది. అమృత బాబాయ్ శ్రవణ్ సహా ఇతర దోషులకు జీవిత ఖైదు విధిస్తూ నల్లగొండ జిల్లా రెండవ అదనపు సెషన్స్, ఎస్సీ ఎస్టీ కోర్టు తీర్పు వెల్లడిరచింది. ఈ కేసు తీర్పుపై ప్రణయ్ తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.ప్రణయ్ హత్య కేసు తీర్పు వెలువడిన నేపథ్యంలో అమృత మరోసారి వార్తలోకి వచ్చింది. ఇంతకీ ఆమె ఏం చేస్తుంది? ఎక్కడ ఉంటుంది? అనే అంశాల మీద నెటిజన్లు ఆరా తీస్తున్నారు. ప్రణయ్ హత్య సమయంలోనే ఆమె ప్రెగ్నెంట్. పరీక్షల కోసం అమృతను హాస్పిటల్ కు తీసుకెళ్తుండగానే దుండగులు అతడిని హత్య చేశారు. అప్పుడు ఆమె 5 నెలల గర్భవతి. ఆ తర్వాత ఆమెకు ఓ బాబు పుట్టాడు. కొంతకాలం తర్వాత ఆమె అత్తామామల ఇంట్లోనే ఉన్నది. కొద్ది నెలల తర్వాత ఆమె తండ్రి ఆత్మహత్య చేసుకోవడంతో మళ్లీ తన తల్లికి దగ్గర అయ్యింది.కొంతకాలం తర్వాత అమృత సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ గా మారింది. పలు రకాల బ్రాండ్లను సోషల్ మీడియా అకౌంట్స్ ద్వారా ప్రమోట్ చేస్తున్నది. తన ఛానెల్ లో వ్యక్తిగత జీవితం, కొడుకుతో గడిపే క్షణాలుతో పాటు లైఫ్ స్టైల్, ఫ్యాషన్ రంగాలకు సంబంధించిన వీడియోలను షేర్ చేస్తున్నది. ఇన్ స్టా, ఫేస్ బుక్, ట్విట్టర్, యూట్యూబ్ ఛానెల్ ద్వారా అనేక విషయాలను పంచుకుంటున్నది. ప్రస్తుతం అమృత కొడుక్కు సుమారు 6 ఏళ్లు ఉన్నాయి. ప్రస్తుతం ఆమె తన తల్లితో కలిసి హైదరాబాద్ లోనే ఉంటుంది. అప్పుడప్పుడు మిర్యాలగూడకు వెళ్లి వస్తుంటారు. ఇందుకు సంబంధిచిన వీడియోలను అమృత సోషల్ మీడియా ద్వారా షేర్ చేసుకుంటుంది. ఇప్పుడిప్పుడే ప్రణయ్ హత్యకు సంబంధించిన చేదు జ్ఞాపకాలను ఆమె మర్చిపోయే ప్రయత్నం చేస్తున్నది. తన కొడుకుతో కలిసి సంతోషంగా జీవిస్తోంది. అమృతతో ప్రణయ్ కి స్కూల్ డేస్ నుంచే పరిచయం ఉంది. చిన్నప్పటి నుంచే స్నేహితులు. ఆ తర్వాత నెమ్మదిగా ఒకరిపై మరొకరికి ఇష్టం ఏర్పడిరది. ఇద్దరూ ఇంజినీరింగ్ పూర్తి చేశారు. ప్రేమలో పడ్డారు. పెళ్లి చేసుకుంటామని అమృత ఇంట్లో అడిగితే, ఆమె తండ్రి మారుతిరావు ఒప్పుకోలేదు. ఈ నేపథ్యంలో జనవరి 31, 2018లో ఇద్దరూ ప్రేమ వివాహం చేసుకున్నారు. ప్రణయ్ మాల కులానికి చెందిన అబ్బాయి కాగా, అమృతది వైశ్య సామాజిక వర్గం. అమృత తండ్రి రియల్ ఎస్టేట్ రంగంలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. తనను కాదని పెళ్లి చేసుకున్నారనే కోపంతో మారుతిరావు కిరాయి హంతకులతో ప్రణయ్ ని హత్య చేయించాడు. ఈ కేసులో మారుతీరావును ఏ1గా చేర్చగా అతడి తమ్ముడు శ్రవణ్ ను ఏ6గా పేర్కొన్నారు. తాజాగా ఈ కేసుకు సంబంధించి తుది తీర్పు వెల్లడైంది.



## డిలిమిటేషన్‌పై త్వరలో అఖిలపక్షం: భట్టి

**హైదరాబాద్, ప్రభాత సూర్యుడు:**

నియోజకవర్గాల పునర్విభజనపై త్వరలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జానారెడ్డి.. రాజకీయ పార్టీలకు ఆయన బహిరంగ లేఖ రాశారు. క్యాబినెట్‌లో తీసుకున్న నిర్ణయం ప్రకారం నియోజకవర్గాల పునర్విభజనపై అఖిల పక్ష భేటీ నిర్వహించాలనుకుంటున్నట్లు లేఖలో పేర్కొన్నారు. ‘జనాభా ప్రాతిపదికన జరగబోయే నియోజకవర్గాల పునర్విభజనతో తెలంగాణకు ప్రమాదం. జరగబోయే నష్టం గురించి అన్ని పార్టీలను ఆహ్వానించి చర్చించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా ఏర్పాటు చేస్తున్న ఈ సమావేశానికి అన్ని పార్టీలు హాజరుకావాలి. ప్రతి పార్టీని ప్రత్యేకంగా ఆహ్వానిస్తాం. త్వరలోనే భేటీకి సంబంధించిన తేదీ, వేదిక ప్రకటిస్తాం‘ అని లేఖలో పేర్కొన్నారు.

# పాక్‌లో రైలు హైజాక్ కేసు

### 30మంది మిలిటెంట్లను హతమార్చిన బలగాలు

**లాహోర్, ప్రభాత సూర్యుడు:**



పాకిస్థాన్‌లో రైలు హైజాక్ ఘటనలో బలోచ్ వేర్పాటువాదుల చెర నుంచి దాదాపు 190 మంది ప్రయాణికులను భద్రతాబలగాలు రక్షించాయి. అలాగే 30 మంది మిలిటెంట్లను మట్టుపెట్టాయని స్థానిక వార్తా సంస్థలు పేర్కొన్నాయి. అయితే మిలిటెంట్లు ఐదు వేర్వేరు ప్రాంతాల్లో 200 మందిని బంధించినట్లు పాకిస్థాన్ ప్రభుత్వ వర్గాలు వెల్లడిరచాయి. బలోచిస్థాన్ ప్రావిన్సులోని పర్వతప్రాంతమైన క్వెట్టా నుంచి ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్సులోని పెషావర్‌కు జాఫర్ ఎక్స్‌ప్రెస్ (ఏజౌజీస ఇలూస।బబ) వెళ్తున్న సమయంలో ఈ హైజాక్ ఘటన చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. రైల్లోని తొమ్మిది బోగీల్లో 400 మంది ప్రయాణికులున్నారు. అలాగే రైల్లో ఉన్న బలోచ్ మిలిటెంట్లు చిన్న బృందాలుగా విడిపోయి ఉండటంతో.. ఆపరేషన్ కష్టతరంగా మారినట్లు భద్రతా వర్గాలు చెబుతున్నాయి. ఇదిలా ఉంటే.. బలోచ్ తిరుగుబాటుదారులు అఫ్గనిస్థాన్‌లోని తమ కీలక నేతతో సంప్రదింపులు జరుపుతున్నట్లు పాకిస్థాన్ అంతర్గత వ్యవహారాల సహాయ మంత్రి వెల్లడిరచారు. హైజాక్‌లో మొత్తం 70 నుంచి 80 మంది వేర్పాటువాదులు పాల్గొన్నారంటూ మీడియాతో మాట్లాడారు. ఈ ఘటన నేపథ్యంలో బలోచిస్థాన్‌కు రాకపోకలు సాగించే అన్ని రైళ్లను ప్రభుత్వం తాత్కాలికంగా నిలిపివేసింది. సైన్యం కిడ్నాప్ చేసిన రాజకీయ ఖైదీలు, ఉద్యమకారులు, అదృశ్యమైన వ్యక్తులను 48 గంటల్లోగా విడిచిపెట్టాలని బలోచ్ లిబరేషన్ ఆర్మీ డిమాండ్ చేస్తోంది. లేకపోతే తమ బందీలుగా ఉన్న వారిని చంపేస్తామని బెదిరిస్తోంది. అంతేకాదు.. రైలును కూడా ధ్వంసం చేస్తామని చెబుతోంది.

# 20 అమ్మకానికి అదిలాబాద్ సిమెంట్ కంపెనీ

**అదిలాబాద్, ప్రభాత సూర్యుడు:**



ఆదిలాబాద్ జిల్లాలోని సిమెంట్ పరిశ్రమ పరికరాలు అమ్మేందుకు కేంద్రం టెండర్లు పిలిచింది. దీన్ని వ్యతిరేకిస్తున్న స్థానికులు పునఃప్రారంభించాలని అభ్యర్థిస్తున్నారు.ఒకప్పుడు అది ఆదిలాబాద్ జిల్లా వాసులకు ఉపాధి కల్పించిన పరిశ్రమ. ఆ పరిశ్రమ ప్రారంభమైన కొన్నేళ్ళకే మూతపడిరది. ఆదిలాబాద్‌లో సిమెంట్ పరిశ్రమను తుక్కులో అమ్మేస్తామంటున్న కేంద్రం `భగ్గుమంటున్న జనం ఇంతకీ ఆ పరిశ్రమ మూత పడటానికి గల ప్రధాన కారణమేంటి..? ఆదిలాబాద్ జిల్లాలో మూతపడ్డ సిమెంట్ పరిశ్రమ ఇది. ఈ సిమెంట్ పరిశ్రమ (సీసీఐ) అదిలాబాద్ సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు 1977 లో శంకుస్థాపన జరిగింది. 1982లో అప్పటి ప్రభుత్వం ముఖ్యమంత్రి వెంగళరావ్ చేతుల మీదుగా ప్రారంభం అయింది. మొత్తం 772 ఎకరాల భూమిని స్థానిక రైతుల వద్ద ఎకరానికి 2 నుంచి 3 వేల రూపాయలకు ప్రభుత్వం కోనుగోలు చేసింది. ఇక్కడ 170 ఎకరాల టౌన్‌షిప్ నిర్మాణానికి ఏర్పాట్లు చేశారు. 48.18 మిలియన్ టన్నుల లైమ్ స్టోన్ నిల్వలు, సున్నపురాయి పుష్కలంగా ఉన్నట్టు గుర్తించారు. ఈ పరిశ్రమ ఏర్పాటుతో 4000 మంది కార్మికులకు ఉపాధి అవకాశాలు దక్కాయి. దేశ వ్యాప్తంగా అనేక చోట్ల ఈ సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అమ్మకాలు చేసింది. ఈ సిమెంట్‌తో అనేక పెద్ద పెద్ద ప్రాజెక్టులు కట్టారు. అత్యంత నాణ్యత కలిగిన సిమెంటుగా పేరొచ్చింది. సిమెంట్ పరిశ్రమ కొన్నేళ్లపాటు బాగే నడిచి..తర్వాత వచ్చిన నష్టాలు కారణంగా 1995లో మూతపడిరది. అప్పటి నుంచి ఎంతో మంది ఈ సిమెంటు పరిశ్రమను పునః ప్రారంభించాలని ఎన్నో విధాలుగా ప్రయత్నాలు చేశారు. అయినప్పటికీ అది జరగలేదు. అలా పరిశ్రమ మొత్తం మూత పడటంతో ఎంతో మంది ఉపాధి కోల్పోయారు. ఎన్నికల వేళ ఆనేక సందర్భాల్లో ఈ సీసీఐ అంశం తెరపైకి వచ్చింది. ఎంతోమంది ప్రజాప్రతినిధులు తమ ప్రభుత్వం వస్తే పునః ప్రారంభిస్తామని హామీలు ఇచ్చారు. 2018లో కేంద్రమంత్రి అమిత్ షా ఆదిలాబాద్ జిల్లాలో ఎన్నికల వేళ హామీ ఇచ్చారు. తమ ప్రభుత్వం మళ్ళీ వస్తే సీసిఐని పునః ప్రారంభిస్తామన్నారు. అయినా దాని ఊసే లేదు. 2023 ఎన్నికల్లో కూడా దేశ ప్రధాని నరేంద్ర మోదీ ఎన్నికల ప్రచారం కోసం ఆదిలాబాద్ వచ్చారు. దాని ప్రస్తావనే తీసుకురాలేదు. దీంతో చాలా మంది నిరాశ చెందారు. అయినా కూడా ప్రజలు అదిలాబాద్‌లో ఎమ్మెల్యే ఎంపి రెండు సీట్లు బీజేపీకే పట్టం కట్టారు. మూతపడిన సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) పరిశ్రమను పునరుద్ధరించాలని చాలా కాలంగా డిమాండ్ చేస్తున్నారు కార్మికులు. ఆ సంస్థ ఆస్తులను విక్రయించాలన్న కేంద్ర ప్రభుత్వ చర్యకు వ్యతిరేకంగా నిరసనలు చేపట్టడానికి సిద్ధమవుతున్నారు. కేంద్రం ఇటీవల యూనిట్ స్క్రాప్, పరికరాలు విక్రయించడానికి టెండర్లు ఆహ్వానించింది. దీని ప్రారంభ ధర రూ. 43.30 కోట్లుగా నిర్ణయించారు. ఈ నిర్ణయంపై ప్రజలు. ఉద్యోగుల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తోంది. ఇటీవల బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటీఆర్ సైతం తన చీ ఖాతాలో ట్వీట్ ద్వారా కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకించారు. బిజేపీ స్థానిక ప్రజాప్రతినిధులు సైతం సీసీఐ ఆస్తులను వేలం వేయకుండా నిరోధించడంలో విఫలమయ్యారని, ఎన్నికల హామీని నెరవేర్చేలా కేంద్రంపై ఒత్తిడి తేలేదని స్థానిక ప్రజలు కార్మిక సంఘాల నాయకులు వాపోతున్నారుయ సీసీఐని పునరుద్ధరించకపోతే భూమిని కేంద్రం రైతులకు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. 1970ల్లో రైతులు నామ మాత్రపు ధరలకు భూములు ఇచ్చారన్నారు. భూములు కోల్పోయిన వారికి ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పుడు భూముల ధరలు విపరీతంగా పెరిగినందున వారి భూములను తిరిగి ఇస్తే న్యాయం జరుగుతుందన్నారు. లేదంటే సీసీఐని పునః ప్రారంభించి ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. కార్మికుల అభిప్రాయం ప్రకారం, సీసీఐ సిమెంట్ పరిశ్రమ గురించీ ప్లాంట్‌కు సొంత భూమి ఉంది. సిమెంట్ ఉత్పత్తికి ముడి పదార్థం, సున్నపురాయి సరిపడ ఉంది. అందుకే పరిశ్రమను పునః ప్రారంభించి ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరుతున్నారు. జిల్లాను అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేయాలని ఆదిలాబాద్ జిల్లా వాసులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.





# పెట్రోల్ పంపును ప్రారంభించిన కలెక్టర్, కమిషనర్

**సిద్దిపేట, ప్రభాత సూర్యుడు:**

తెలంగాణ రాష్ట్ర పోలీస్ వెల్ఫేర్ సొసైటీ ద్వారా సిద్దిపేట లో నూతనంగా నిర్మించిన ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంపును జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి..పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ బుధవారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ ఇరువులు మాట్లాడుతూ. తెలంగాణ స్టేట్ పోలీస్ వెల్ఫేర్ సొసైటీ ద్వారా సిద్దిపేట పట్టణం పొన్నాల గ్రామ శివారు పోలీస్ కన్వెన్షన్ సెంటర్ ఎదురుగా హనుమాన్ టెంపుల్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంపును ప్రారంభించడం జరిగిందని తెలిపారు. పోలీస్ పెట్రోల్ పంపులో డీజిల్, పెట్రోల్ ఎలాంటి కల్తీ లేకుండా క్వాలిటీ క్వాంటిటీగా ఉంటుందని తెలిపారు. సిద్దిపేట పట్టణ ప్రజలు ప్రముఖులు వ్యాపారస్తులు చుట్టుపక్కల గ్రామాల వారు ప్రజలు పెట్రోల్, డీజిల్ పోసుకొని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

పోలీస్ పెట్రోల్ పంపు ద్వారా వచ్చే ఆదాయం పోలీస్ డిపార్ట్మెంట్ సిబ్బంది యొక్క వెల్ఫేర్ కార్యక్రమాలకు ఉపయోగించడం జరుగుతుందని తెలిపారు.పోలీస్ కన్వెన్షన్ ద్వారా వచ్చే ఆదాయం కూడా పోలీసు వెల్ఫేర్ సొసైటీకి వినియోగించడం జరుగుతుందని తెలిపారు. పోలీస్ కన్వెన్షన్ సెంటర్ పోలీస్ కుటుంబ సభ్యులకు మెంటెనెన్స్ ఖర్చులతో మరియు ఇతరులకు అందుబాటులో ఉండే విధంగా ధరలు నిర్ణయించడం జరిగిందని పోలీస్ కన్వెన్షన్ సెంటర్ అద్భుతంగా ఆహ్లాదకరంగా సుశాలమైన పార్కింగ్ తో చాలా బాగుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, ఏసీపీలు మధు, పురుషోత్తం రెడ్డి, సతీష్, రవీందర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు విష్ణు ప్రసాద్, రాజేష్,ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, శ్రీధర్, శ్రీధర్ గౌడ్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ఇన్స్పెక్టర్లు,సిఐలు వాసుదేవరావు, ఉపేందర్, విద్యాసాగర్, తెలంగాణ రాష్ట్ర పోలీస్ సంఘం ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, సీసీ నితిన్ రెడ్డి, మరియు పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గుంతలతో సతమతం

**చిలుకూరు, ప్రభాత సూర్యుడు:**

మండల కేంద్రం నుండి దూదియా తండా మీదుగా కోదాడ మండలం గుడిబండ వెళ్లేందుకు ఉన్న ప్రధాన రహదారి గుంతలమయంగా మారింది. ఈ దారిలో ప్రయాణించే బాటసారూలు రైతులు నానా యాతన పడుతున్నారు. పంటలు సాగు చేసే సమయంలో అన్నదాతల అగసాట్లుచెప్పనవసరం లేదు. ప్రభుత్వాలు మారుతున్న ఈ రోడ్డు పరిస్థితి అంతే ఉందని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ఈ గ్రామాల ప్రజలు దరఖాస్తు చేయగా ఇటీవల మండల కేంద్రం నుంచి కోదాడ మండలం గుడిబండ వరకు రెండు వరూసల రహదారి కి సంబంధించి నిధులు మంజూరు చేశారు. కానీ నేటికీ అమలుకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై పంచాయతీరాజ్ ఏఈ సాయిరాంను వివరణ కోరగా నిధులు మంజూరైన మాట వాస్తవమేనని, రోడ్డు నిర్మాణ పనులను గుత్తేదారుకు అప్పగించామని అన్నారు. సదరు గుత్తేదారు కోదాడ మండల పరిధిలో పనులు చేస్తున్నాడని ఆ పనులు ముగిసిన వెంటనే చిలుకూరు నుండి పనులు ప్రారంభిస్తాడని తెలిపారు.



# జర్నలిస్టు శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర రోడ్డు డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి

**ఆర్థికసాయం అందజేత**

**తుర్కయంజాల్ - ప్రభాత సూర్యుడు**

ఇటీవల ఆకస్మికంగా చనిపోయిన విశాలాంధ్ర దిన పత్రిక విలేకరి సూరేపల్లి శ్రీనివాస్ కుటుంబ సభ్యులను బుధవారం రాష్ట్ర రోడ్డు డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి పరామర్శించారు. వారి కుటుంబాన్ని ప్రభుత్వం పరంగా ఆదుకోవడానికి అన్ని విధాల కృషి చేస్తామని తెలిపారు.బాధిత కుటుంబాన్ని పరామర్శించినవారిలో టీపీసీసీ సభ్యులు కాకుమాను సునీల్, కాంగ్రెస్ నేతలు కుంట గోపాల్ రెడ్డి, కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్, కంబాలపల్లి ధన్ రాజ్, మర్రి మహేందర్ రెడ్డి, సామ భీంరెడ్డి, నారని శేఖర్ గౌడ్, బొగ్గు శ్రీను, గుడ్ల అర్జున్, బీజేపీ నాయకులు కందాల బలదేవ రెడ్డి తదితరులు శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.





# చొప్పదండి పోలీసుస్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం

**కరీంనగర్, ప్రభాత సూర్యుడు:**

కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని చొప్పదండి పోలీస్ స్టేషన్ ను బుధవారం నాడు కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తనిఖీ చేసారు. పోలీసు స్టేషన్ ఆవరణలో పలు కేసుల్లో పట్టుబడి స్వాదీనంలో ఉన్న వాహనాల వివరాలు అడిగారు. పోలీస్ స్టేషన్ లో హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడారు. వారికి కేటాయించబడిన విధులు అడిగి తెలుసుకున్నారు. సరైన పద్ధతిలో రికార్డుల నిర్వహణ, నమోదైన కేసుల వివరాలు సిసిటిఎన్ఎస్ లో పొందు పరచాలన్నారు. పెండిరగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. నమోదైన సైబర్ నేరాల గురించి తెలుసుకున్నారు. విసిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గ్రామాల వారీగా పోలీసు స్టేషన్ పరిధిలోని అన్నీ గ్రామాలకు పోలీసు అధికారులను కేటాయించాలని ఆదేశించారు. నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు పలు సూచనలు చేసారు. పోలీసు స్టేషన్ లో అన్ని రకాల విధులను సక్రమంగా నేర్చుకోవాలన్నారు. రికార్డ్ నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షను, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, సమన్లు మొదలుగు విధులను సీనియర్ల ద్వారా తెలుసుకోవాలన్నారు. నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరని తెలిపారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో చొప్పదండి ఇంచార్జి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా ఉన్న కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్, పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్. ఓ. ఎస్సై అనూష ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.




# గుంతలతో సతమతం

**చిలుకూరు, ప్రభాత సూర్యుడు:**

మండల కేంద్రం నుండి దూదియా తండా మీదుగా కోదాడ మండలం గుడిబండ వెళ్లేందుకు ఉన్న ప్రధాన రహదారి గుంతలమయంగా మారింది. ఈ దారిలో ప్రయాణించే బాటసారూలు రైతులు నానా వ

యాతన పడుతున్నారు. పంటలు సాగు చేసే సమయంలో అన్నదాతల అగసాట్లుచెప్పనవసరం లేదు. ప్రభుత్వాలు మారుతున్న ఈ రోడ్డు పరిస్థితి అంతే ఉందని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ఈ గ్రామాల ప్రజలు దరఖాస్తు చేయగా ఇటీవల మండల కేంద్రం నుంచి కోదాడ మండలం గుడిబండ వరకు రెండు వరూసల రహదారి కి సంబంధించి నిధులు మంజూరు చేశారు. కానీ నేటికీ అమలుకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై పంచాయతీరాజ్ ఏఈ సాయిరాంను వివరణ కోరగా నిధులు మంజూరైన మాట వాస్తవమేనని, రోడ్డు నిర్మాణ పనులను గుత్తేదారుకు అప్పగించామని అన్నారు. సదరు గుత్తేదారు కోదాడ మండల పరిధిలో పనులు చేస్తున్నాడని ఆ పనులు ముగిసిన వెంటనే చిలుకూరు నుండి పనులు ప్రారంభిస్తాడని తెలిపారు.





# నారాయణ విద్యాసంస్థల కిచెన్ లో పురుగులు

**రంగారెడ్డి , ప్రభాత సూర్యుడు :**

కుంట్లూరు లోని నారాయణ విద్యాసంస్థల సెంట్రల్ కిచెన్ లోఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు జరిపారు. కిచెన్ పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నట్లు గుర్తించారు. కుల్లిపోయిన టమాటో, ఆలు తో పాటు ఇతర కూరగాయలను వాడుతున్నట్లు గుర్తించారు. తుప్పు పట్టిన కత్తులతో కూరగాయల కటింగ్ చేస్తున్నారు. ఈగలు, బొద్దింకలు కిచెన్ లో తిరుగుతున్నాయని ఫుడ్ సేఫ్టీ అధికారులు వెల్లడిరచారు. ఇక్కడ వండిన ఫుడ్ ని నిర్వహకులు నారాయణ విద్యాసంస్థల హాస్టల్స్ లో విద్యార్థులకు వడ్డిస్తున్నారు. లైసెన్స్ లేకుండా తొమ్మిది వెహికిల్స్ లో ఫుడ్ ని నారాయణ విద్యాసంస్థలకు తరలిస్తున్నారు. నారాయణ సెంట్రల్ కిచెన్ నిర్వాహకులకు నోటీసులిచ్చారు.



# ఓయూలో విద్యార్థుల అందోళన


**సికింద్రాబాద్, ప్రభాత సూర్యుడు :**

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు తెలంగాణ అసెంబ్లీలో చట్టబద్ధత కల్పించే అంతవరకు అన్ని రకాల పోటీ పరీక్షల ఫలితాలను వాయిదా వేయాలని ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో చేస్తున్న రిలే నిరాహార దీక్ష నేటితో రెండవ రోజుకు చేరుకుంది. గ్రూప్ ఫలితాలను వెంటనే నిలిపివేయాలని ఎంఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. వర్గీకరణ లేకుండా ప్రభుత్వం గ్రూప్ ఫలితాలను విడుదల చేయడం సిగ్గుచేటు అన్నారు. రిలే నిరాహార దీక్షను ఉస్మానియా యూనివర్సిటీ పోలీసులు భగ్నం చేశారు. అనంతరం ఎంఎస్ఎఫ్ నాయకులను అరెస్ట్ చేసి బొల్లారం పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఎంఎస్ఎఫ్ నాయకుల అక్రమ అరెస్టులను ఖండిస్తూ ఎంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడు చిప్పలపల్లి సోమశేఖర్ మాదిగ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. దిష్టిబొమ్మ దహనం చేసిన ఎంఎస్ఎఫ్ నాయకులను ఉస్మానియా యూనివర్సిటీ పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్ కు తరలించారు. ప్రజాస్వామ్యంలో నిరసనలు తెలుపుతూ అరెస్టులు చేయడం సిగ్గుచేటు అన్నారు. ఖబడ్దార్ రేవంత్ రెడ్డి అంటూ నినాదాలు చేశారు.

# తెలంగాణలో అన్ని రకాల వైఫల్యాలకు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కారణం

**మండిపడ్డ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అద్దంకి దయాకర్**

**హైదరాబాద్, ప్రభాత సూర్యుడు:**



తెలంగాణలో అన్ని రకాల వైఫల్యాలకు మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు కారణమని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అద్దంకి దయాకర్ మండిపడ్డారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానన్న హామీ నుంచి ఉద్యోగాల వరకు అన్నిటినీ గాలికొదిలేశారని దుయ్యబట్టారు. బిసిలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల కోసం చట్టం తీసుకరావాలనే ఆలోచన పదేళ్లలో కెసిఆర్ కు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. ప్రతిపక్షమే కాదు ప్రతిపక్ష నాయకుడిగా కూడా కెసిఆర్ విఫలమయ్యారని ధ్వజమెత్తారు. ఎస్ సి వర్గీకరణ గురించి పట్టించుకోలేదని, మంద కృష్ణ మాదిగను రెండు సార్లు జైల్లో పెట్టారని విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఆరు గ్యారెంటీలలో ఐదు గ్యారెంటీలను పూర్తి చేస్తున్నామని అద్దంకి తెలియజేశారు.గత పది సంవత్సరాలు కెసిఆర్ ప్రభుత్వం ఇండ్లు, ఉద్యోగాలు ఎందుకు ఇవ్వలేదని, ఇప్పుడు ఎలా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారని అడిగారు. కెసిఆర్ పాలనలో ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేదని, ఇప్పుడు ఫస్ట్ తారీఖును జీతాలు ఇస్తున్నామన్నారు. తెలంగాణలో బిఆర్ఎస్ బతికి ఉండడం అనేది విడ్డూరమని ఎద్దేవా చేశారు. టిఆర్ఎస్ పార్టీలో తెలంగాణ అనే పదం తొలగించిన తరువాత తెలంగాణ గురించి ఎలా మాట్లాడుతారని అద్దంకి ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణను ఇచ్చిందని , అభివృద్ధి కూడా చేస్తుందని పేర్కొన్నారు. తెలంగాణలో ప్రజాస్వామ్య ప్రభుత్వం ఉందని, ప్రశ్నించే గొంతులు ప్రశ్నిస్తున్నాయని, విమర్శించే వాళ్లు విమర్శలు చేయడంతో ప్రభుత్వం కూడా వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకుంటుందన్నారు.

# ప్రభుత్వం ఉద్యోగం కోసం భర్తను చంపిన భార్య

**నల్లగొండ , ప్రభాత సూర్యుడు:**

ప్రభుత్వం ఉద్యోగం కోసం భర్తను భార్య చంపి అనంతరం అనారోగ్యంతో చనిపోయాడని నమ్మించిన సంఘటన నల్లగొండ జిల్లాలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం? నల్లగొండ జిల్లా కేంద్రంలోని పాతబస్తీలో మహ్మద్ ఖలీల్(44), తన భార్య అక్సర్ జహ, తల్లి మహ్మద్ బేగం, కుమారుడితో కలిసి ఉంటున్నాడు. ఖలీల్ కనగల్ మండల పరిధిలోని చర్లగౌరారంలో పాఠశాలలో అటెండర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. జనవరి 25న అతడికి మూర్ఛ రావడంతో స్థానిక ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ అతడు చనిపోయాడు.అక్సర్ జహ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తుచేస్తున్నారు. తల్లి మహ్మద్ బేగం తన కుమారుడి మరణంపై అనుమానాలు ఉన్నాయని పోలీసులకు తెలిపింది. పోస్టుమార్టమ్‌లో బలమైన గాయంతో చనిపోయినట్టు తేలడంతో మహ్మద్ బేగంను అదుపులోకి తీసుకొని తనదైన శైలిలో ప్రశ్నించారు. వివాహం జరిగి 18సంవత్సరాలు అవుతుందని, ఖలీల్ మద్యానికి బానిసగా ప్రతీరోజు వేధిస్తున్నాడని, వేధింపులు శృతి మించడంతో అడ్డు తొలిగించుకోవాలని నిర్ణయం తీసుకన్నాడు. అతడు చనిపోతే ప్రభుత్వం ఉద్యోగం తన కుమారుడికి వస్తుందని నమ్మకంతో అతడి తలపై సుత్తెతో బాదడంతో మృతి చెందాడని పోలీసులకు వివరించింది. పోలీసులు భార్యను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.



## విద్యార్థులకు ఛావా సినిమా ప్రత్యేక ప్రదర్శన

**కోరుట్ల, ప్రభాత సూర్యుడు:**

చత్రపతి శంభాజీ మహారాజ్ వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక సరస్వతీ శిశు మందిర్ విద్యార్థులు శంభాజీ మహారాజు చిత్రపటానికి పూలమాలలు వేసి కి నివాళులు అర్పించారు.ఈ సంధర్భంగా లక్ష్మీ థియేటర్లో ఛావా సినిమాను విద్యార్థులు వీక్షించారు. ఈ అవకాశం కల్పించిన సనాతన ధర్మ పరిషత్, జనసేన నాయకులకు విద్యార్థులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.అలాగే సరస్వతి శిశు మందిర్ స్కూలుకు పూర్వ వైభవం తీసుకొచ్చి విద్యార్థినీ, విద్యార్థులకు దేశభక్తిని సనాతన ధర్మాన్ని ప్రతిరోజు వారికి అర్థమయ్యేలా చెబుతూ కార్పోరేట్ స్కూల్లకు దీటుగా సరస్వతీ శిశు మందిరాన్ని నడిపిస్తూ విద్యార్థినీ, విద్యార్థులను దేశభక్తులుగా ధర్మ భక్తులుగా తీర్చిదిద్దుతున్న సరస్వతీ శిశు మందిర్ స్కూల్ యాజమాన్యానికి సనాతన ధర్మ పరిషత్, జనసేన నాయకులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు వడ్లకొండ రాజ గంగారం, చెట్పల్లి శంకర్,ముదిగొండ రాజేశం, సభ్యులు వనపర్తి చంద్రమోహన్ కొండ బత్తిని అమర్నాథ్, పాఠశాల ప్రధానాచార్యులు గోపు వెంకటేష్, కరస్పాండెంట్ నీలి శ్రీనివాస్ పూర్వ విద్యార్థులు యెన్నం కిషోర్,విద్యార్థులు పాల్గొన్నారు.



## పశు వైద్య కళాశాలలో కిసాన్ మేళ

**కోరుట్ల, ప్రభాత సూర్యుడు:**

పట్టణంలోని పీవీ నరసింహారావు పశువైద్య కళాశాలలో గిరిజన రైతుల శ్రేయస్సు కొసం జాతీయ మాంస పరిశోధనా సంస్థ(ఎన్.ఎమ్.ఆర్.ఐ) ఆధ్వర్యంలో మంగళవారం కిసాన్ మేళా నిర్వహించారు.ఈ సంధర్భంగా గ్రామీణ రైతులకు, పశుపోషణలో అదనపు ఆదాయానికి సంబంధించిన మెలకువలను నేర్పి, వారి సందేహాలను నివృత్తి చేశారు.ఆధునిక పద్ధతిలో వ్యవసాయం, పశుపోషణకు సంబంధించిన వివిధ శాఖల నిపుణులు రూపొందించిన పరికరాలు, ఉత్పత్తులను ప్రదర్శించి,రైతులకు వివరించారు.. రైతులకు ఉపయోగపడే ఖనిజలవణ మిశ్రమము, నట్టల మందు గోలీలు, కొన్ని మేలు రకం విత్తనాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ దాసరి శ్రీనివాస్,ఎన్.ఎం.ఆర్.ఐ సంచాలకులు డాక్టర్. బార్జుదే, పీవీ నరసింహారావు పశువైద్య విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్. ఏ శరత్ చంద్ర, పరిశోధనా సంచాలకులు డాక్టర్ సిహెచ్ హరికృష్ణ, ఎన్.ఎం.ఆర్.ఐ శాస్త్రవేత్త డాక్టర్. పి బసవారెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి డాక్టర్ బి. నరేష్, జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్. ఎస్.ఎల్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



## మోహన్‌బాబుతో మాకెలాంటి భూ లావాదేవీలు లేవు

- **సౌందర్య ఆస్తులతో మంచు కుటుంబానికి సంబంధం లేదు**
- **ఆరోపణలను తోసిపుచ్చిన సౌందర్య భర్త రఘు**

**హైదరాబాద్, ప్రభాత సూర్యుడు:**

సినీ నటులు మంచు మోహన్ బాబు, సౌందర్య ఆస్తి వ్యవహారం తెలుగు రాష్ట్రాల్లో ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. హైదరాబాద్ జల్‌పల్లిలోని మోహన్ బాబు నివాసానికి సంబంధించిన ఆరు ఎకరాల భూమిని సౌందర్య నుంచి ఆయన అక్రమంగా లాక్కున్నారని, అలాగే సౌందర్యను మోహన్ బాబు హత్య చేయించారంటూ ఖమ్మం జిల్లా పోలీసులకు ఫిర్యాదు అందిన విషయం తెలిసిందే. ఈ వార్త ఇప్పుడు పెను సంచలనం సృష్టిస్తోంది. అయితే దీనిపై సౌందర్య భర్త రఘు స్పందించారు. సౌందర్య మరణంలో మోహన్ బాబు లేదని, తమ ఆస్తిని ఆయన లాక్కున్నారనే ఆరోపణలను రఘు ఖండిరచారు. హైదరాబాద్‌లోని ఆస్తి విషయమై కొన్ని రోజులుగా తప్పుడు వార్తలు వస్తున్నాయని ఆయన అన్నారు. అవన్నీ నిరాధారమైన ఆరోపణలని కొట్టిపారేశారు. తన భార్య సౌందర్య నుంచి మోహన్ బాబు అక్రమంగా పొందిన ఆస్తి ఏదీ లేదని రఘు తేల్చి చెప్పారు. తనకు తెలిసినంత వరకూ మోహన్ బాబుతో తాము ఎలాంటి ఆర్థిక లావాదేవీలు జరపలేదని స్పష్టం చేశారు. మోహన్ బాబుతో తమకు 25 ఏళ్లుగా బలమైన మంచి సంబంధాలు ఉన్నాయని తెలిపారు. తన భార్య, బావ, అలాగే ఇరుకుటుంబాలు ఎల్లప్పుడూ సత్సంబంధాలు కలిగి ఉన్నట్లు చెప్పుకొచ్చారు. ఆస్తి వ్యవహారంలో జరుగుతున్న ప్రచారంలో నిజం లేదని, తమ నుంచి ఆయన ఎలాంటి ఆస్తులూ స్వాధీనం చేసుకోలేదని మరోసారి సుస్పష్టం చేశారు. ఇలాంటి తప్పుడు వార్తలు ప్రచారం చేయె?ద్దని కోరుకుంటున్నట్లు రఘు విజ్ఞప్తి చేశారు. కాగా, 17 ఏప్రిల్ 2004న లోక్ సభ ఎన్నికల ప్రచారానికి హెలికాప్టర్‌లో వెళ్తూ ప్రముఖ నటి సౌందర్య చనిపోయిన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో సౌందర్య సోదరుడు అమర్నాథ్ సైతం ప్రాణాలు కోల్పోయారు. అయితే తాజాగా ఖమ్మం జిల్లా ఏదులాపురానికి చెందిన ఎదురుగట్ల చిట్టిమల్లు అనే వ్యక్తి ఖమ్మం కలెక్టర్, రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. హైదరాబాద్ జల్‌పల్లిలో సౌందర్యకు ఆరు ఎకరాల్లో ఎస్టేట్ ఉందని, దాన్ని అమ్మాలని మోహన్ బాబు ఆమెపై ఒత్తిడి తెచ్చారని ఫిర్యాదులో పేర్కొన్నాడు. దీనికి సౌందర్య ఒప్పుకోకపోవడంతో సాక్ష్యాలు దొరక్కుండా హత్య చేయించారని ఆరోపించాడు. వెంటనే మోహన్ బాబుపై క్రిమినల్ కేసు నమోదు చేయాలంటూ ఫిర్యాదు చేశాడు.

## ప్రభుత్వం సామాజిక న్యాయం సంక్షేమానికి కట్టుబడి ఉంది

- **తెలంగాణ భౌగోళిక ప్రాంతమే కాదు ఒక భావోద్వేగ ప్రాంతమని**
- **స్థిరత్వం, దృఢసంకల్పానికి గుర్తు తెలంగాణ.**
- **260 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి చేసి దేశంలోనే రికార్డు.**
- **రైతులే ఆత్మ , వారి అభివృదదే లక్ష్యం.**
- **గేమ్‌ఛేంజర్‌గా నిలిచిన మహాలక్ష్మి పథకం.**
- **ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించిన గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ**



**హైదరాబాద్, ప్రభాత సూర్యుడు:**

మా ప్రభుత్వం సామాజిక న్యాయం సంక్షేమానికి కట్టుబడి ఉందని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ తెలిపారు. అభివృద్ధి, ప్రగతివైపు తెలంగాణ అడుగులు వేస్తోందని ప్రశంసించారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ప్రసంగించారు. తెలంగాణ భౌగోళిక ప్రాంతమే కాదని, ఒక భావోద్వేగ ప్రాంతమని, స్థిరత్వం, దృఢసంకల్పానికి గుర్తు తెలంగాణ అని, 260 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి చేసి దేశంలోనే తెలంగాణ రికార్డు సృష్టించిందని ప్రశంసించారు. తెలంగాణకు రైతులే ఆత్మ అని, వారి అభివృద్ధికి కృషి చేస్తున్నామని, ప్రజల కోసం నిరంతరం శ్రమించే వాళ్లే అన్నదాతలు అని జిష్ణుదేవ్ వర్మ కొనియాడారు.తెలంగాణ అభివృద్ధిలో రైతుల భాగస్వామ్యం ఉందని, రైతులకు మద్దతివ్వడం వారిని శక్తిమంతులుగా తీర్చిదిద్దడమే తమ బాధ్యత అని, దేశంలోనే అత్యధికంగా ధాన్యం పండిస్తున్న రాష్ట్రం తెలంగాణ అని తెలియజేశారు. రైతులకు రుణమాఫీ చేశామని, ఇదే రైతుల పట్ల తమ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. 25.35 లక్షల మంది రైతులకు ప్రయోజనం కల్పించామని, ఎకరానికి రూ.12 వేల చొప్పున రైతులకు అందిస్తున్నామని, రైతు నేస్తం అమలు చేస్తున్నామని, వరకి రూ.500 చొప్పున బోనస్ ఇస్తున్నామని, రైతుల కోసం వ్యవసాయ కమిషన్ ఏర్పాటు చేశామన్నారు. గేమ్‌ఛేంజర్‌గా మహాలక్ష్మి పథకం నిలిచిందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణి కల్పిస్తున్నామని జిష్ణుదేవ్ వర్మ వివరించారు.

## ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు రుసుము చెల్లింపు చేసేలా చర్యలు తీసుకోవాలి

- **జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్**

**జగిత్యాల, ప్రభాత సూర్యుడు:**



మున్సిపల్ పరిధిలో ఉన్న ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులను ఒక్కో వార్డులో మూడు దరఖాస్తులను చొప్పున ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు రుసుము చెల్లింపు చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ అన్నారు.బుధవారం రోజున జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్ లో అన్ని మండలాల ఎంపిఓ, మున్సిపల్ కమిషనర్, జిల్లా టౌన్ ప్లానింగ్ అధికారి టీపివో, తోపాటు రాబోయే పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో విద్యార్థులతో జిల్లా కో ఆర్డినేటర్స్ అధికారులతో జిల్లా కలెక్టర్ జూమ్ మీటింగ్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ అన్ని మండలాల వారీగా ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల వివరాలు తెలుసుకున్నారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మున్సిపల్ పరిధిలో ఉన్న ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులను ఒక్కో వార్డులో మూడు దరఖాస్తులను చొప్పున ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు రుసుము చెల్లింపు చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే ప్రతి ఒక్క పంచాయతీ లో ప్రతి రోజు 50 దరఖాస్తులు ఎల్ ఆర్ ఎస్ రుసుము చెల్లింపులు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీ ఓ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.అలాగేపదవ తరగతి 2024`25 విద్యార్థులకు జిల్లా కలెక్టర్ వర్చ్యువల్ (జూమ్) సమావేశం ద్వారా విద్యార్థులతో దిశా నిర్దేశం చేశారు. 2024`25 విద్య సంవత్సరం పదవ తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థులతో వర్చ్యువల్ (జూమ్) మీటింగ్లో కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ఎటువంటి భయాందోళన చెందకుండా పదవ తరగతి పరీక్షలను పూర్తి సన్నద్ధతతో ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ పరీక్షలు రాయాలని, మంచి ఫలితాలను సాధించాలని వారికి సలహాలను సూచనలను ఇవ్వడం జరిగింది. విద్యార్థులందరూ కలెక్టర్ సూచించిన 'పంచసూత్రాలను' పాటించి ఉత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థులకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.ఈ సమావేశంలో ,డిపిఓ మధన్ మోహన్, జిల్లా విద్యా అధికారి, రాము, టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీనివాస్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మహిళా సదస్సుకు హాజరయిన మంత్రి సీతక్క

**సికింద్రాబాద్ , ప్రభాత సూర్యుడు:**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్, సోషల్ సైన్స్, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో ప్రమోటింగ్ ఉమెన్స్ రైట్స్, జెండర్ ఈక్వాలిటీ అండ్ ఫాస్టరింగ్ ఎంపవర్మెంట్ అనే అంశంపై రూమ్ నెంబర్ 133 లో ఒకరోజు జాతీయ సదస్సును నిర్వహించారు. సదస్సుకు మంత్రి సీతక్క ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు ఆత్మవిశ్వాసంతో ఆర్థికంగా ఎదగాలని అన్నారు. అదేవిధంగా మహిళలు రాజకీయాలలో రావాలన్నారు. యువత రాజకీయాల్లోకి వస్తే ప్రజలకు మంచి చేసే పాలసీలు తీసుకొస్తారని తెలిపారు. మహిళా దినోత్సవ వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు.

## సోషల్ మీడియాలో రేవంత్‌పై దుష్ప్రచారం

**ఇద్దరు యూట్యూబర్లను అరెస్ట్ చేసిన పోలీసులు**

**హైదరాబాద్, ప్రభాత సూర్యుడు:**

సామాజిక మాధ్యమాల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ వీడియోలు పోస్టు చేసిన ఇద్దరు యూట్యూబర్‌లను పోలీసులు అరెస్టు చేశారు. కేసు వివరాలను సైబర్ క్రైమ్ అదనపు సీపీ విశ్వప్రసాద్ మీడియాకు వెల్లడిరచారు. 'నిప్పు కోడి' అనే ఎక్స్ హ్యాండిల్‌లో సీఎంను తిడుతున్న వీడియో వైరల్‌గా మారిందని కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి కైలాష్ ఫిర్యాదు చేశారు. పల్స్ టీవీకి చెందిన ఓ రిపోర్టర్ గుర్తు తెలియని వ్యక్తిని ఇంటర్వ్యూ చేశారు. అందులో మాట్లాడిన వ్యక్తి సీఎం రేవంత్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారు. పల్స్ టీవీ ఉద్దేశ పూర్వకంగానే ఈ వ్యాఖ్యలు చేయించిందని దర్యాప్తులో గుర్తించాం. పల్స్ టీవీలో వచ్చిన ఈ వీడియోను 'నిప్పుకోడి' అనే ఎక్స్ హ్యాండిల్‌లో ట్రోల్ చేశారు. కేసు దర్యాప్తు చేసి ఆ టీవీ ఛానెల్ సీఈవో, జర్నలిస్ట్ రేవతితో పాటు పల్స్ టీవీ ప్రతినిధి బండి సంధ్య అలియాస్ తన్వి యాదవ్‌ను అరెస్ట్ చేశాం. టీవీ కార్యాలయంలో సోదాలు నిర్వహించి రెండు ల్యాప్ టాప్‌లు, రెండు హార్డ్ డిస్కులు, ఒక లోగో, ఒక రూటర్, 7 సీపీయూలు స్వాధీనం చేసుకున్నాం. రేవతిపై గతంలో బంజారాహిల్స్, ఎల్‌బీనగర్‌లో కేసులు ఉన్నాయి' అని అదనపు సీపీ విశ్వప్రసాద్ తెలిపారు.

## నిఖిల్ భరత్ విద్యార్థి కి పిహెచ్డీ పట్టా

**మెట్ పల్లి, ప్రభాత సూర్యుడు:**

పట్టణంలోని నిఖిల్ భరత్ కాన్వెంట్ హై స్కూల్ లో పదవ తరగతి వరకు విద్యను అభ్యసించిన ఎస్. రచన శ్రీ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా స్టేట్ అగ్రికల్చర్ యూనివర్సిటీ నుండి న్యూట్రిషన్ పరిశ్రమలో యూనివర్సిటీ నుండి డాక్టరేట్ ను పొందారు.రచన రైతు కుటుంబానికి చెందిన చురుకైన విద్యార్థి పాఠశాల దశ నుండి వ్యవసాయం పట్ల ఎక్కువ మక్కువ చూపించింది.. అలాగే పాఠశాలలో నిర్వహించిన ప్రతి సెమినర్స్ లో ఎప్పుడు వ్యవసాయం మీద మాట్లాడేదని,తను ఒక వ్యవసాయంలో పరిశోదనలు చేసి ఆదునిక వ్యవసాయంలో ఇంకా ఎక్కువ ఉత్పత్తులను పెంచాలని తపనతో ఎంఎస్సి అగ్రికల్చర్ చేసి అదే యూనివర్సిటీ నుండి పి హెచ్ డి చేసి జిల్లా లోనే న్యూట్రిషన్ లో పి హెచ్ డి పొందిన ఏకైక మహిళగా నిలిచింది. ప్రస్తుతం తాను నేషనల్ ఇన్ డిగ్రీ ఆఫ్ సీనియర్ రిసెర్చ్ సైంటిస్ట్ గా కొనసాగుతుంది. రచన సాధించిన విజయలకు పాఠశాల ప్రిన్సిపాల్ విబి. మహర్షి అభినందిచారు. భావిష్యత్తులో ఇంకా ఎన్నో నూతన పరిశోధనలు చేసి న్యూట్రిషన్ అభివృద్ధికి ద్రోహదపడాలని ఆకాంక్షించారు.తమను పాఠశాల విద్యార్థి దశ నుండి ప్రోత్సహించిన ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్ అనిత,మిగిత ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు రచన కృతజ్ఞతాలు తెలిపింది.

## కులవివక్షపై ప్రతిఘటన పోరాటాలకు సిద్ధంకండి

- **ప్రణయ్ హత్య కేసుపై కోర్టు తీర్పు హర్షనీయం**
- **ఏప్రిల్ నెల మొత్తం పూలే అంబేద్కర్ జనజాతరలు**
- **కేవీపీఎస్ వరంగల్ జిల్లాస్థాయి సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు**



**వరంగల్, ప్రభాత సూర్యుడు:**

శాస్త్ర సాంకేతిక రంగం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేటి ఆధునిక యుగంలో కూడా గ్రామ సీమల్లో కులవివక్ష అంటరానితనం ప్రత్యక్షంగా, పట్టణాల్లో పరోక్షంగా కొనసాగుతుందని ఈ వివక్షపై ప్రతిఘటన పోరాటాలకు నేటితరం సిద్ధం కావాలని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారు బుధవారం వరంగల్ శివనగర్ రఘునాథ భవన్లో కెవిపిఎస్ జిల్లా స్థాయి సమావేశం జరిగింది కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఉసిల్ల కుమార్ ఆవుల ఉదయ్ కుమార్ ను అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు ముఖ్యఅతిథిగా హాజరైన కేవీపీఎస్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు మాట్లాడుతూ కేవీపీఎస్ ఏప్రిల్ నెలను మహానీయుల మాసంగా ప్రకటించుకొని కులవివక్షపై ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలు చేపట్టనున్నట్లు ఆయన చెప్పారు ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. నేటికి దళితులకు గుడి ప్రవేశం లేని గ్రామాలు, బతుకమ్మ ఆడనీయని గ్రామాలు, క్షవరం చేయకపోవడం,దసరా పండుగ సందర్భంగా జమ్మి ఆకు తెంపారని దాడి, హోటళ్ళలో రెండు గ్లాసుల పద్ధతి, పాఠశాలల్లో దళితులు మధ్యాహ్న భోజనం వంట చేస్తే విద్యార్థులు తినకపోవడం రచ్చబండ మీద కూర్చొనియ్యకపోవడం వంటి కులవివక్ష రూపాలు కొనసాగున్నాయని చెప్పారు పట్టణాల్లో దళితులకు ఇల్లు అద్దెకు ఇవ్వడం లేదన్నారు ఇంకా అనేక రూపాల్లో కుల వివక్ష అంటరానితనం కొనసాగుతుందన్నారు వీటన్నిటిని పారద్రోలటానికి ఉన్న చట్టాలు జీవోలు రాజ్యాంగబద్ధమైన హక్కులను పాలకవర్గాలు అమలు చేయడంలేదన్నారు ఈ వివక్ష రూపాలపై ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలు నిర్మించాలన్నారు ఏప్రిల్ నెల మొత్తాన్ని మహనీయుల మాసంగా కేవీపీఎస్ ప్రకటించి పూలే అంబేద్కర్ జన జాతరలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నామన్నారు కుల వివక్ష అంటరానితనం ఎక్కడ కొనసాగితే అక్కడ ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటం నిర్మించాలన్నారు కులవివక్ష అంటరానితనాన్ని సమూలంగా నిర్మూలనకు కేవీపీఎస్ సన్నద్ధం అవుతుందన్నారు కులవివక్ష అంటరానితనం కుల దురహంకార హత్యలు సాంఘిక బహిష్కరణలు జోగిని వ్యవస్థ ఇలాంటి వాటిని పారద్రోలటానికి ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు, రాజ్యాంగ హక్కులు, చట్టాలు అమలుకోసం ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు నల్గొండ జిల్లా కోర్టు ప్రణయ్ హత్య కేసులో ఇచ్చిన తీర్పుపట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు రాష్ట్రంలో జరిగిన 128 కుల దురహంకార హత్యల్లో బలైన వారందరికీ నివాళులర్పించారు. కుల దురహంకార హత్యలకు పాల్పడిన ప్రతి ఒక్కరికి నల్గొండ జిల్లా కోర్టు మాదిరిగే తీర్పులు రావాలని ఆకాంక్షించారు రాష్ట్రంలో మరో కుల దురహంకార హత్య జరగకుండా కులాంతర వివాహితులు రక్షణ చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు .సామాజిక ఉద్యమ ప్రతిఘటన పోరాటాలను సామూహికంగా పౌర సమాజం కూడా బలపరచాలని ఆయన కోరారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు సిహెచ్ రంగయ్య మాట్లాడుతూ జిల్లాలో కూడా ఇంకా కొన్ని గ్రామాల్లో దేవాలయ ప్రవేశం లేకపోవడం వంటి కులవివక్ష కొనసాగుతుందన్నారు. ఏప్రిల్ నెల మొత్తాన్ని మహనీయుల మాసంగా ప్రకటించుకొని వారి స్ఫూర్తితో కులవివక్షపై ప్రతిఘటన పోరాటాలు నిర్మించాలన్నారు జిల్లాలో అన్ని రాజకీయ పార్టీలు సంఘాలు సహకరించాలన్నారు ప్రభుత్వ అధికార యంత్రాంగం వివక్ష నిర్మూలనకు సహకరించాలన్నారు కేవీపీఎస్ జిల్లాకార్యదర్శి అరూరి కుమార్ మాట్లాడుతూ కుల వివక్ష అంటరానితనం నేటికీ కొనసాగుతుండటం మన దేశం యొక్క హీనస్థితికి అద్దంపడుతుందన్నారు యువతరం ఇలాంటి సామాజిక రుగ్మతులను పారద్రోలటానికి సంసిద్ధం కావాలన్నారు కులదురహంకార హత్యలకు భావితరం బలవుతుందని చెప్పారు .



## తెలంగాణ ప్రతినిధుల విషయం తేల్చండి

**చంద్రబాబుకు కొండా సురేఖ లేఖ**

**హైదరాబాద్, ప్రభాత సూర్యుడు:**

తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖల అమలు విషయమై తితిదే అధికారులకు స్పష్టమైన సూచనలు ఇవ్వాలని ఏపీ సీఎం చంద్రబాబునాయుడుకు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ విన్నవించారు. ఈ మేరకు ఆమె బాబుకు లేఖ రాశారు. 'తిరుమల వెంకన్న దర్శనం కోసం తెలంగాణ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీల సిఫార్సు లేఖలను అనుమతించాలని నిర్ణయించడం సంతోషం కలిగించింది. అయితే, తితిదే అధికారులు మీా ఆదేశాలను సరిగ్గా పట్టించుకోవడం లేదు. భక్తులకు ఇబ్బంది లేకుండా ఈ విషయంలో తితిదేకు సత్వరమే సూచనలు ఇవ్వాలని కోరుతున్నాం' అని చంద్రబాబుకు ఆమె విజ్ఞప్తి చేశారు.

ప్రభాత సూర్యుడు
13.03.2025 గురువారం
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక



# ర్యాంకింగ్స్‌లో దూసుకొచ్చిన రోహిత్ శర్మ

## మూడో స్థానంలో కొనసాగుతున్న రోహిత్
## అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ర్యాంకింగ్స్ విడుదల

అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ తాజాగా విడుదల చేసిన వన్డే ర్యాంకింగ్స్?లో టీమ్‌ఇండియా కెప్టెన్ సత్తా చాటాడు. ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్?లో అత్యుత్తమ ప్రదర్శన వల్ల రెండు స్థానాలు మెరుగుపర్చుకున్నాడు. ప్రస్తుతం రోహిత్ 756 రేటింగ్స్?తో మూడో స్థానంలో కొనసాగుతున్నాడు. స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీ (736 రేటింగ్స్) ఒక ప్లేస్ కోల్పోయి ఐదో స్థానానికి పడిపోయాడు. యంగ్ బ్యాటర్ శుభ్?మన్ గిల్ అగ్ర స్థానం పదిలంగా ఉంచుకున్నాడు. టాప్ -5 లో ముగ్గురు టీమ్‌ఇండియా బ్యాటర్లే ఉండడం విశేషం.ఇక యంగ్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ (704 రేటింగ్స్) 8వ స్థానంలోనే కొనసాగుతుండగా, న్యూజిలాండ్ యంగ్ బ్యాటర్ రచిన్ రవీంద్ర (643 రేటింగ్స్) సత్తా చాటాడు. ఏకంగా 14స్థానాలు మెరుగుపర్చుకొని 14వ ప్లేస్? దక్కించుకున్నాడు.మరోవైపు బౌలింగ్ విభాగంలో మహీశ్ తీక్షణ 680 రేటింగ్స్?తో టాప్?లోనే ఉండగా, మిచెల్ శాంట్నర్ (657 రేటింగ్స్) ఆరు స్థానాలు ఎగబాకి రెండో ప్లేస్?కు దూసుకొచ్చాడు. టీమ్‌ఇండియా స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ (650 రేటింగ్స్) మూడు స్థానాలు మెరుగుపర్చుకొని మూడో ప్లేస్?లో కొనసాగుతున్నాడు. సీనియర్ రవీంద్ర జడేజా (616 రేటింగ్స్) టాప్ 10లోకి ఎంట్రీ ఇచ్చాడు. ప్రస్తుతం 10వ స్థానంలో ఉన్నాడు.



# ఓపెనర్‌గా ఆడే ఛాన్స్ ఇవ్వండి

## స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ కీలక వ్యాఖ్యలు


గత కొన్ని రోజులుగా వార్తల్లో నిలుస్తోన్న టీమ్‌ఇండియా సీనియర్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ మరోసారి తన కామెంట్స్?తో నెట్టింట వైరలయ్యాడు. ఐపీఎల్ 2025 సీజన్ కోసం పంజాబ్ కింగ్స్ తరఫున బరిలోకి దిగుతున్న ఈ స్టార్, రీసెంట్ ?గా తన టీమ్?తో కలిసి ప్రాక్టీస్‌ను మొదలుపెట్టాడు. అంతకుముందు ఐపీఎల్‌లో రూ.18 కోట్లు వెచ్చించి చాహల్‌ను పంజాబ్ దక్కించుకుంది. అయితే, ఇప్పుడీ కొత్త సీజన్‌లో నయా అవతార్?లో మెరిసేందుకు సిద్ధమంటూ చాహల్ ఓ వీడియోలో సందడి చేశాడు. ప్రస్తుతం ఆ గ్లింప్స్ క్రీడాభిమానుల దృష్టిని ఆకర్షిస్తోంది. పంజాబ్ టీమ్? హెడ్? కోచ్? రికీ పాంటింగ్‌కు చాహల్ ఓ ఆఫర్ ఇచ్చాడు. ఒకవేళ టీమ్?కు ఓపెనర్ అవసరం ఉంటే తనను పరిగణనలోకి తీసుకోవాలంటూ ఓ వీడియో మెసేజ్ పంపాడు.'రికీ ఓపెనింగ్ స్లాట్ ఏమైనా ఖాళీగా ఉందా?' అంటూ ఫన్నీ కామెంట్స్ కూడా చేశాడు. అయితే ప్రాక్టీస్ చేసేందుకు వెళ్తున్న సమయంలో రికీని బ్యాటింగ్ ఆర్డర్ గురించి అడగటం కూడా ఆ వీడియోలో ఉంది. దానికి తగ్గట్లుగా రికీ కూడా తన బ్యాటింగ్? స్కిల్స్?ను చూపిస్తూ సందడి చేశాడు. తన ఫన్నీ సైడ్?తో టీమ్? మెంబర్స్?ను నవ్వించాడు.ఇదిలా ఉండగా, చెందిన ముగ్గురు టాప్ ప్లేయర్లను ఎలాగైనా పంజాబ్ టీమ్?లోకి తీసుకోవాలని అనుకున్నట్లు గతంలో రికీ పాంటింగ్ వెల్లడిరచాడు. అందులో చాహల్ కూడా ఉన్నట్లు ఆయన వెల్లడిరచాడు. మెగా ఆక్షన్?లో నేను టీమ్‌ఇండియాకు చెందిన ముగ్గురు ప్లేయర్లను దక్కించుకోవాలని బలంగా అనుకుంటున్నాను. అందులో నాలుగేళ్లుగా టీమ్?తో ఉంటోన్న అర్ష్‌దీప్ సింగ్‌ను కూడా తీసుకోవాలని భావించాను. అయితే ఓ కెప్టెన్‌గా గతంలోనే నేను పనిచేసిన శ్రేయస్ అయ్యర్ కోసం చివరి వరకూ ప్రయత్నించి దక్కించుకున్నాం. ఇక నా లిస్ట్?లో ఉన్న మూడో ప్లేయర్? చాహల్. తప్పకుండా ఈ ముగ్గురితో జట్టు బ్యాలెన్స్?డ్?గా ఉంటుందని అనుకుంటున్నా'' అని రికీ తెలిపాడు.

**పంజాబ్ కింగ్స్ తుది జట్టు :** శ్రేయాస్ అయ్యర్ (కెప్టెన్), విష్ణు వినోద్, జాస్ ఇన్‌గ్లిస్, గ్లెన్ మ్యాక్స్‌వెల్, హరనూర్ పన్ను, పాయల్ అవినాష్, ప్రభుసిమ్రాన్ సింగ్, శశాంక్ సింగ్, మార్కస్ స్టాయినీస్, నేహాల్ వధేరా, మార్కో యాన్సన్, హర్‌ప్రీత్ బ్రార్, ప్రియాన్ష్ ఆర్య, అజ్మతుల్లా ఓమర్జాయ్, యశ్ ఠాకూర్, ముషీర్ ఖాన్, ఆరోన్ హార్డీ, జేవియర్, సూర్యాన్ష్ షెడ్గే, అర్షదీప్ సింగ్, యుజ్వేంద్ర చాహల్, వ్యాషక్ విజయ కుమార్, లోకీ ఫెర్గ్యూసన్, కుల్దీప్ సెన్, ప్రవీణ్ దుబే.



# రాహుల్‌కు ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్సీ ఆఫర్
# నో చెప్పిన కేఎల్ రాహుల్

ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి తిరిగి వచ్చిన తర్వాత కెఎల్ రాహుల్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. కెప్టెన్సీకి నో చెప్పాడు. కెఎల్ రాహుల్ తీసుకున్న ఈ నిర్ణయం ఐపీఎల్ కెప్టెన్సీకి సంబంధించినది. ఐపీఎల్ 2025లో ఢల్లీక్యాపిటల్స్‌కు కెప్టెన్ ఆఫర్‌ను రాహుల్ తిరస్కరించాడు. ఢల్లీక్యాపిటల్స్ ఫ్రాంచైజీ రాహుల్‌కు కెప్టెన్సీని ఆఫర్ చేసిందని, దానిని అతను అంగీకరించలేదని నివేదిక పేర్కొంది. కెఎల్ రాహుల్ కెప్టెన్సీ ఆఫర్‌ను తిరస్కరించాడు. ఆటగాడిగా జట్టుకు మరింత సహకారం అందించాలనుకుంటున్నానని చెప్పాడు. కెఎల్ రాహుల్ జట్టు కెప్టెన్సీకి నిరాకరించిన తర్వాత, ఇప్పుడు అక్షర్ పటేల్ ఢల్లీఫ్రాంచైజీకి నాయకత్వం వహించవచ్చని వార్తలు వస్తున్నాయి. ఎందుకంటే కెప్టెన్సీ ఈ రెండు పేర్ల మధ్యే జరిగింది. ఐపీఎల్ 2025 మెగా వేలంలో ఢల్లీక్యాపిటల్స్ రూ.14 కోట్లకు బిడ్డింగ్ చేసి కేఎల్ రాహుల్‌ను కొనుగోలు చేసింది. రాహుల్‌కు గతంలో ఐపీఎల్‌లో కెప్టెన్‌గా పనిచేసిన అనుభవం ఉంది. 202021లో పంజాబ్ కింగ్స్‌కు కెప్టెన్‌గా, 2022 నుండి 2024 వరకు లక్నో సూపర్ జెయింట్స్‌కు కెప్టెన్‌గా ఉన్నాడు. అతను ఢల్లీలో చేరినప్పుడు కెప్టెన్సీ రేసులో అతడి పేరు ముందంజలో ఉంది. ఇప్పుడు రాహుల్ ఆటగాడిగా మాత్రమే ఆడాలనుకుంటున్నట్లు మీడియా నివేదికలు పేర్కొన్నాయి. రాహుల్ తీసుకున్న ఈ నిర్ణయం ఢల్లీకి కూడా పని చేస్తుంది. ఐపీఎల్‌లో అత్యంత స్థిరంగా రాణిస్తున్న ఆటగాళ్లలో రాహుల్ ఒకరు. 2018 నుండి 2024 వరకు ఆడిన 7 ఐపీఎల్ సీజన్లలో 6లో తను 500 లేదా అంతకంటే ఎక్కువ పరుగులు చేశాడు. రాహుల్ కెప్టెన్ కాకపోతే అక్షర్ కెప్టెన్ కావడం ఖాయం. కానీ సమస్య ఏమిటంటే రాహుల్ లాగా అతనికి ఐపీఎల్‌లో కెప్టెన్సీ అనుభవం పెద్దగా లేదు. ఆటగాడిగా అతను బ్యాటింగ్, బౌలింగ్ రెండిరటితోనూ చాలాసార్లు తనను తాను నిరూపించుకున్నారు. కానీ అతను ఇంకా కెప్టెన్‌గా తనను తాను నిరూపించుకోవాల్సి ఉంది. బహుశా ఢల్లీక్యాపిటల్స్ అతనికి ఆ అవకాశం ఇస్తుందేమో చూడాలి.



# సన్ రైజర్స్ అభిమానులకు బిగ్ సర్ప్రైజ్

## సన్ రైజర్స్ కొత్త జెర్సీ విడుదల



ఐపీఎల్ జోష్ మరికొన్ని రోజుల్లోనే మొదలవబోతోంది. టోర్నీలోని ఫ్రాంచైజీల సందడి మామూలుగా లేదు. హైదరాబ్దా కు చెందిన సన్ రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ తాజాగా అభిమానులకు బిగ్ సర్ప్రైజ్ ఇచ్చింది. ఈ సీజన్ కు గాను తమ జట్టు సభ్యులు ధరించే జెర్సీ ఫొటోలని తాజాగా విడుదల చేసింది. సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఇందుకు సంబంధించిన పోస్టును రిలీజ్ చేశారు. ఈ వీడియో క్షణాల్లో వైరలైంది. కుర్రాళ్లు అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్ నూతన జెర్సీలను ధరించి, తగ్గేదేలే అన్నట్లుగా ఫోజు పెట్టారు. ఇక ఈ వీడియోపై కామెంట్లు చేస్తూ, లైకులు, షేర్లతో సోషల్ మీడియాను ఆరెంజ్ ఆర్మీ సభ్యులు షేక్ చేస్తున్నారు. దాదాపుగా గతేడాది ధరించిన జెర్సీలానే ఉంది. ఇక గతేడాది ధనాధన్ ఆటతీరుతో మైమరిపించిన సన్ రైజర్స్.. ఈ ఏడాది తన జట్టును మరింత పటిష్టం చేసుకుంది. కోర్ టీమ్‌లోని చాలామంది ప్లేయర్లను రిటైన్ చేసుకున్న సన్.. ఈ ఏడాది ఇషాన్, మహ్మద్ షమీ, హర్షల్ పటేల్, ఆడమ్ జంపాలాంటి ప్లేయర్లను జట్టులోకి తీసుకుంది. దీంతో టీమ్ మరింత బలోపేతమైనట్లు విశ్లేషకులు పేర్కొంటున్నారు. గతేడాది ఫటాఫట్ ఆటతీరుతో ప్రత్యర్థి బౌలర్లను ముప్పతిప్పలు పెట్టారు సన్ బ్యాటర్లు. ముఖ్యంగా ఆరంభంలోనే ఓపెనర్లు ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ.. ప్రతి బంతిని బౌండరీకి తరలించాలని ఆడుతూ, ముచ్చెటమలు పట్టించారు. హెన్రీచ్ క్లాసెన్, నితీశ్ రెడ్డి కూడా ధనాధన్ ఆటతీరుతో ఎంతో మంది బౌలర్లకు నిద్ర లేని రాత్రుళ్లను మిగిల్చాడు. ఈ ఏడాది ఇషాన్, అభినవ్ మనోహర్ లాంటి హిట్టర్లతో బలం మరింత పెరిగింది. ఇక బౌలింగ్‌లో షమీ, హర్షల్, జంపా, కెప్టెన్ పాట్ కమిన్స్ రాకతో మరింత స్ట్రాంగ్ గా మారింది. ఈనెల 23ను హైదరాబాద్ లోని ఉప్పల్ మైదానం వేదికగా తమ తొలి మ్యాచ్ ను ఆడనుంది. మ.3.30 గంటలకు మాజీ చాంపియన్ రాజస్థాన్ రాయల్స్ తో తలపడనుంది. 2016 టైటిల్ గెలిచిన సన్.. 2018, 2024లో రన్నరప్ గా నిలిచింది. దీంతో ఈసారి మరో టైటిల్ నెగ్గాలని భావిస్తోంది.

# టీమ్ ఇండియాపై సర్వత్రా ప్రశంసలు

- **25 ఏళ్ల నాటి పగకు ప్రతీకారం తీర్చుకున్న భారత్**
- **సీనియర్ల రాణింపుతో విమర్శకుల నోళ్లకు మూతలు**



దుబాయ్ వేదికగా జరిగిన ఇండియా వర్సెస్ న్యూజిలాండ్ ఫైనల్ పోరులో కివీస్ జట్టును మట్టి కరిపించి ఛాంపియన్స్ ట్రోఫీను మూడోసారి ముద్దాడిరది టీమ్ ఇండియా. లీగ్ దశ నుంచి నాకౌట్ వరకు ఒక్క మ్యాచ్ ఓడిపోకుండా కప్ గెల్చుకుంది. 25 ఏళ్ల నాటి పగకు ప్రతీకారం తీర్చుకున్న టీమ్ ఇండియాను నిశితంగా గమనిస్తే ఓ అరుదైన ఫీట్ సాధించిందని చెప్పాలి. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 చేజిక్కించుకున్న టీమ్ ఇండియాలో చాలా ప్రత్యేకతలు ఉన్నాయి. వయసు మళ్లింది..ఇక రిటైర్మెంట్ అవసరమనే ట్రోలింగ్‌కు చెక్ చెప్పడమే కాకుండా ఆ సీనియర్లే మ్యాచ్‌ను గెలిపించారు. టోర్నీ మొత్తం బౌలర్లతో ఆధిపత్యంగా సాగింది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్ ఫామ్‌లో రావడమే కాకుండా ముగ్గురూ మూడు నాలుగు సందర్భాల్లో జట్టును ఆదుకున్నారు. ఎంతైనా సీనియార్టీ పనిచేస్తుందని రుజువు చేశారు. అందరి నోళ్లకు మూతలు వేశారు. ఇదంతా ఓ ఎత్తైతే టోర్నీలో ఏ ఇతర జట్టుకు లేని ప్రత్యేకత టీమ్ ఇండియాలో ఉంది. అదే ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఛాంపియన్స్ ట్రోఫీ 2025 కైవసం చేసుకున్న టీమ్ ఇండియాలో కొన్ని ప్రత్యేకతలున్నాయి. టీమ్ ఇండియా ప్లేయింగ్ 11లో 10 మంది ఆటగాళ్ల వయస్సు 30 ఏళ్లు దాటి ఉంది. ఐసీసీ టోర్నమెంట్ గెలిచిన ఓల్డ్ టీమ్‌గా భారత జట్టు నిలిచిందని చెప్పవచ్చు. ఎందుకంటే మరే ఇతర జట్టులోనూ ఇంతమంది 30 ఏళ్ల వయస్సు దాటినవాళ్లు లేరు. టీమ్ ఇండియా తరపున ఆడిన ప్లేయింగ్ 11లో పది మంది వయస్సు మూడు పదులు దాటి ఉండటం విశేషం. ఒక్క శుభమన్ గిల్ ఒక్కడే 27 ఏళ్ల వయస్సు కలిగినవాడు. మరో 23 ఏళ్ల హర్షిత్ రాణా ఉన్నాడు కానీ మొదటి మ్యాచ్ తరువాత అతను 33 ఏళ్ల వరుణ్ చక్రవర్తితో రీప్లేస్ అయ్యాడు. ఇక ఈ టోర్నీకు ఎంపికై ఒక్క మ్యాచ్ ఆడని 30 ఏళ్ల వయస్సులోబడి ఉన్నవారిలో రిషభ్ పంత్ , అర్షదీప్ సింగ్, వాషింగ్టన్ సుందర్ ఉన్నారు. వీరిలో రిషభ్ పంత్ వయస్సు 27 , అర్షదీప్ సింగ్ 26 ఏళ్లు కాగా, వాషింగ్టన్ సుందర్ వయస్సు 25 ఏళ్లు. కానీ ఈ ముగ్గురు ఈ టోర్నీలో ఒక్క మ్యాచ్ ఆడలేదు. ప్లేయింగ్ 11లో ఏకంగా 10మంది 30 ఏళ్ల వయస్సు దాటినవాళ్లు కావడం గమనార్హం. 30 ఏళ్లు దాటిన ఇంతమంది కలిగిన జట్టు ఐసీసీ టోర్నీ గెలవడం కూడా ఇదే తొలిసారి కావచ్చు. వయస్సు చెప్పుకోడానికే కానీ ఆటకు కాదని నిరూపించారు. అందుకే ఛాంపియన్స్ ట్రోఫీ 2025 గెల్చుకుని ఛాంపియన్స్ అయ్యారు. మూడు పదుల వయస్సు దాటినా వాడి తగ్గలేదని నిరూపించారు.



## 14న అర్జున్ S/O వైజయంతి ప్రీటీజర్ రిలీజ్

నందమూరి కళ్యాణ్ రామ్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ అర్జున్ S/O వైజయంతి. ఈ చిత్రంలో విజయశాంతి పవర్ ఫుల్ పాత్రలో కనిపిస్తున్నారు. ఈ యాక్షన్-ప్యాక్డ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లో ఈ రెండు పాత్రలు మధ్య డైనమిక్స్ కీలకంగా వుండబోతున్నాయి. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహించి ఈ చిత్రాన్ని అశోక క్రియేషన్స్. ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్‌లపై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మించారు. ఫస్ట్ లుక్ పోస్టర్‌తో గ్రేట్ ఇంపాక్ట్ ని క్రియేట్ చేసిన ఈ మూవీ ప్రీ-టీజర్‌ను మార్చి14న విడుదల చేస్తామని మేకర్స్ అనౌన్స్ చేశారు. ఈ పోస్టర్‌లో కళ్యాణ్ రామ్ మోడరన్ అవతార్‌లో కనిపించారు. ఫ్రెంచ్ గడ్డం, షేడ్స్‌తో, భారీ మైనింగ్ ల్యాండ్‌స్కేప్ లో డైనమిక్ గా వాక్ చేస్తూ రావడం అదిరిపోయింది. ఈ ప్రీ-టీజర్ లో అఫీషియల్ టీజర్ విడుదల తేదీని కూడా రివిల్ చేస్తోంది. ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్ రామ్ ప్రసాద్ అద్భుతమైన విజువల్స్ అందించగా, అజనీష్ లోక్‌నాథ్ సంగీతం సమకూర్చారు. ఎడిటింగ్ తమ్మిరాజు, స్క్రీన్‌ప్లే శ్రీకాంత్ విస్సా అందించారు. సినిమా ఇప్పటికే టాకీ పార్ట్ పూర్తి చేసుకుంది. మిగిలిన పార్ట్‌లు పూర్తయ్యాక, రిలీజ్ డేట్ ని అనౌన్స్ చేయడానికి మేకర్స్ సిద్ధంగా ఉన్నారు.



## సిద్ధు జొన్నలగడ్డ ‘జాక్’ చిత్రానికి ఆర్ఆర్ అందిస్తున్న సామ్ సిఎస్

స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ ప్రస్తుతం బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో ‘జాక్ కొంచెం క్రాక్’ అనే చిత్రాన్ని చేస్తున్నారు. ఈ మూవీ ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతోంది. సిద్ధు, భాస్కర్‌ల క్రేజీ కాంబోకి తగ్గట్టుగానే జాక్ సినిమా ఉండబోతోందని టీజర్, పాటలు చూస్తేనే అర్థం అవుతోంది. ఈ సినిమాలో సిద్ధు సరసన వైష్ణవి చైతన్య హీరోయిన్‌గా నటించారు. ప్రస్తుతం జాక్ సినిమాకు సంబంధించిన ఓ అప్డేట్‌ను మేకర్లు ప్రకటించారు. సౌత్‌లో సామ్ సీఎస్‌కి సంగీత దర్శకుడిగా ఉన్న డిమాండ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అలాంటి క్రేజీ యంగ్ మ్యూజిక్ డైరెక్టర్ శామ్ సీఎస్ ఈ జాక్ చిత్రానికి నేపథ్య సంగీతాన్ని అందిస్తున్నారు. రీసెంట్‌గా పుష్ప 2, సుడల్ 2లో శామ్ సీఎస్ అందించిన ఆర్ఆర్ అందరినీ మెప్పించిన సంగతి తెలిసిందే. బ్లాక్ బస్టర్ హిట్స్‌తో దూసుకుపోతోన్న శామ్ సీఎస్ ఇక జాక్ సినిమాలో సిద్ధుని ఏ రేంజ్‌లో ఎలివేట్ చేస్తారా? అని ఫ్యాన్స్ అంతా ఎదురుచూస్తున్నారు. ఈ చిత్రానికి అచ్చు రాజమణి పాటలు అందిస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ చేసిన సాంగ్స్ సినిమా మీద అంచనాల్ని పెంచేశాయి. ఇంకా ఈ మూవీ రిలీజ్ అయ్యేందుకు దాదాపుగా 30 రోజులున్నాయి. ప్రస్తుతం మేకర్లు పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉన్నారు.



## రష్మికా మందన్నా ఆమె రికార్డునే చెరిపేస్తుందా?

రాజ్ కుమార్ రావ్-శ్రద్ధా కపూర్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన `స్త్రీ 2` ఎలాంటి విజయం సాధించిందో తెలిసిందే. `స్త్రీ`కి సీక్వెల్ చిత్రం కావడంతో భారీ అంచనాల మధ్య రిలీజ్ అయింది. భారీ వసూళ్లు సాధిస్తుందని అంచనాలున్నాయి? కానీ అంతకు మించి రికార్డు వసూళ్లు సాధించి హారర్ చిత్రాల్లో ఓ బ్రాండ్ గా మారిన సంగతి తెలిసిందే. బాక్సాఫీస్ వద్ద సినిమా ఏకంగా 800 కోట్లకు పైగా వసూళ్లను సాధించింది. అయితే ఇప్పుడీ సినిమా వసూళ్లనే రష్మిక మందన్నా చిత్రం `థామా` టార్గెట్ చేసిందనే ప్రచారం వెలుగు లోకి వస్తుంది. ఇందులో రష్మికతో పాటు ఆయుష్మాన్ ఖురానా కూడా కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఈ సినిమా కూడా దినేష్ విజన్ హారర్ యూనివర్స్ లో భాగంగా రూపొందుతుంది. ఆదిత్య సర్పోధర్ తెరకె క్కిస్తున్నారు. ఇది కూడా మైథలాజికల్ స్క్రిప్ట్. అశ్వథామ పాత్రను బేస్ చేసుకుని తెరకెక్కిస్తున్నారు. Also Read - బ్లాక్ అండ్ వైట్‌లో పొన్నాడ సూపర్ అశ్వథామ అంటే? కల్కి 2898 లో అమితాబచ్చన్ పోషించిన సంగతి తెలిసిందే. సినిమాలో ఈ పాత్ర ఎంతో శక్తివంతమైనది. అందులో పేరుకే ప్రభాస్ హీరో తప్ప! అమితాబ్ పాత్ర సినిమాలో ఎంత బలంగా ఉంటుందన్నది తెలిసిందే. అదే పాత్రను బేస్ చేసుకుని ఈ స్క్రిప్ట్ ని సిద్దం చేసినట్లు తెలుస్తోంది. వాస్తవానికి ఆ సినిమాకి ముందుగా థామ అనే టైటిల్ కంటే? `వాంపైర్స్ ఆఫ్ విజయనగర` అనే టైటిల్ ను పరిశీలించారుట. కానీ కథకు పురాణ ఇతిహాసంతో ముడి ఉండటంతో `థామా` గా ఫైనల్ చేసినట్లు తెలుస్తోంది. ఈ సినిమాపై దర్శక, నిర్మాతలు చాలా కాన్ఫిడెంట్ గా కనిపిస్తున్నారు. 500 కోట్ల మార్క్ ను సునాయాసంగా చేరుకుంటుందనే ధీమాను వ్యక్తం చేస్తున్నారు. ఓపెనింగ్స్ రూపంలోనే భారీ మొత్తంలో రాబడుతుందని హిట్ టాక్ తె చ్చుకుంటే 800 కోట్లకు పైగా రాబడుతుందనే నమ్మకాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## ప్రీమియర్స్ తోనే "దిల్ రూబా" సక్సెస్ జర్నీ స్టార్ట్ అవుతుంది

### -ప్రీ రిలీజ్ ఈవెంట్ లో హీరో కిరణ్ అబ్బవరం



హీరో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ "దిల్ రూబా" ప్రీ రిలీజ్ ఈవెంట్ కు వచ్చిన గెస్ట్ లు, మీడియా మిత్రులు, నా ఫ్యాన్స్ కు నమస్కారం. నా ప్రతి సినిమాకు ప్రొడక్షన్ డిజైనర్ సుధీర్, డీవోపీ డేనియల్ విశ్వాస్ తప్పకుండా ఉంటారు. వీళ్లు ఉంటే నాకు చాలా ధైర్యంగా ఉంటుంది. "దిల్ రూబా"కు సామ్ సీఎస్ గారు ఇచ్చిన మ్యూజిక్ అద్భుతంగా వచ్చింది. ఆయన మ్యూజిక్ కోసమైనా మీరు "దిల్ రూబా" చూడాలి. మా మూవీతో సారెగమా వారు అసోసియేట్ కావడం సంతోషంగా ఉంది. నేను ఇండస్ట్రీలోకి వచ్చి ఐదేళ్లవుతోంది. పది సినిమాలు చేశాను. కిరణ్ కష్టపడుతున్నాడు అని మీరంతా నా సినిమాల పట్ల ఆదరణ చూపిస్తున్నారు. ఇదే ప్రేమను కాపాడుకుంటూ ఇకపైనా సినిమాలు చేస్తా. నా మొదటి సినిమా రిలీజ్ కాకముందే పది మంది కిరణ్ అన్న అభిమానులం అని నా వెంట ఉండేవారు. ఇప్పుడా పది మంది వందలు, వేలు అయ్యారు. నా ఫ్యాన్స్ గురించి మాట్లాడాలంటే ఎమోషన్ అవుతాను. మీ అభిమానం కాపాడుకుంటూ గర్వపడేలా సినిమాలు చేస్తానని చెబుతున్నా. సినిమా ఇండస్ట్రీలోకి హోప్ తో వచ్చే ఎంతోమంది ఇక్కడి కష్టాలు పడలేక తిరిగి వెళ్లిపోవడం చూశా. కానీ మీరు ధైర్యంగా ఉండండి తప్పకుండా మీరూ నాలాగ సంతోషంగా ఉండే రోజు వస్తుంది. ఊర్ల నుంచి సినిమా మీద ప్యాషన్ తో వచ్చేవారిలో ఓ పదిమందికి ఏటా నేను సాయం చేస్తా. అది ఫుడ్ కానీ, షెల్టర్ కానీ అవకాశాలు కానీయండి నా వల్ల చేతనైన సాయం వారికి చేస్తా. నేను ఇంకా సక్సెస్ అయితే ఏటా వందమంది ఔత్సాహికులకు సాయం చేయాలనుకుంటున్నా. నా ప్రతి సినిమాలో 40 నుంచి 50 మంది కొత్త వాళ్లకు అవకాశాలు కల్పిస్తున్నా. ఇకపైనా ఆ ప్రయత్నం కొనసాగిస్తా. మొదట్లో "దిల్ రూబా"ను ఎలా రిసీవ్ చేసుకుంటారో అని భయపడిన మాట నిజం. అయితే ఇప్పుడు మా టీమ్ అంతా చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నాం. ఈ నెల 14న కాదు 13 సాయంత్రమే "దిల్ రూబా" ప్రీమియర్స్ తో మా సక్సెస్ జర్నీ స్టార్ట్ కాబోతోంది. హోలీ పండుగను మా మూవీతో కలిసి థియేటర్స్ లో సెలబ్రేట్ చేసుకోండి. సినిమా 2 గంటల 20 నిమిషాల్లో ఎక్కడా బోర్ ఫీల్ కారు. క సినిమాలో కంటెంట్ చూశారు. "దిల్ రూబా"లో కిరణ్ అబ్బవరంను చూస్తారు. విశ్వకరుణ్ నన్ను సినిమాలో చూపించిన విధానం, నాతో చెప్పించిన డైలాగ్స్ మిమ్మల్ని ఆకట్టుకుంటాయి. వుమెన్ ప్రతి ఒక్కరూ ఈ మూవీకి వెళ్లండి. మీ మీద రెస్పెక్ట్ తో ఈ సినిమా చేశాం. ఫ్యామిలీస్ అంతా "దిల్ రూబా"కు వెళ్లండి. మీరు ఇబ్బందిపడే ఒక్క డైలాగ్, ఒక్క సీన్ కూడా సినిమాలో ఉండదు. ఇంత క్లీన్ గా కమర్షియల్ సినిమా తీయగలరా అని దిల్ రూబా చూశాక మీరే అంటారు. ఇది న్యూ ఏజ్ కమర్షియల్ సినిమా. సినిమా ఎంత పెద్ద సక్సెస్ అనేది ఇప్పుడే చెప్పలేను కానీ మీ టైమ్ ను వృథా చేయను, మీకు ఎంటర్ టైన్ మెంట్ గ్యారెంటీ అని మాత్రం ఇవ్వగలను. అన్నారు.

## కోర్ట్ సినిమా బ్యూటీఫుల్ లవ్ స్టోరీతో వున్న గొప్ప కోర్ట్ రూమ్ డ్రామా : డైరెక్టర్ రామ్ జగదీష్

కోర్ట్' సినిమా బ్యూటీఫుల్ లవ్ స్టోరీతో వున్న గొప్ప కోర్ట్ రూమ్ డ్రామా. మన జీవితం తెరపై చూస్తున్నట్లుగా ఉంటుంది. తప్పకుండా ఆడియన్స్ కి కనెక్ట్ అవుతుంది: డైరెక్టర్ రామ్ జగదీష్

నేచురల్ స్టార్ నాని వాల్ పోస్టర్ సినిమా ప్రెజెంట్ చేస్తున్న మూవీ 'కోర్ట్' స్టేట్ వర్సెస్ ఎ నోబడీ' ప్రియదర్శి ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ చిత్రాన్ని రామ్ జగదీష్ దర్శకత్వం వహించారు. ప్రశాంతి తిపిర్నేని నిర్మించారు. దీప్తి గంటా సహ నిర్మాతగా వ్యవహరించారు. ఇప్పటికే రిలీజైన ట్రైలర్ అలానే ప్రేమలో పాట కూడా ప్రేక్షకుల నుంచి అద్భుతమైన ప్రశంసలు అందుకున్నాయి. ఈ చిత్రం మార్చి 14న థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో దర్శకుడు రామ్ జగదీష్ సినిమా విశేషాలు విలేకరుల సమావేశంలో పంచుకున్నారు.

**జగదీష్ గారు ఈ కథ చేయడానికి మీకు స్ఫూర్తి?**

ఈ కథ ఫోక్సో యాక్ట్ నేపథ్యంలో ఉంటుంది. నిజజీవితంలో ఇలాంటి ఒక కేసుని నేను పరిశీలించాను. ఆ కేసు గురించి తెలుసుకున్నప్పుడు నిజంగా ఇలా కూడా ఉంటుందా అని సందేహంగా అనిపించింది. ఇలాంటి కేసులు ఇంకా చాలా ఉన్నాయని తెలిసింది. ఆ కేసులు అన్నిటి మీద కూడా రీసెర్చ్ చేశాను. ఏపీ తెలంగాణలో వందల కేసులు ఉన్నాయి. ఇవన్నీ స్క్రీన్ మీద అడ్రస్ చేస్తే బాగుంటుంది కదా అనిపించింది. ఈ కథ కోసం చాలా కేసు ఫైల్స్ చదివాను. అన్ని కేస్ ఫైల్స్ లో ఉన్న మెటీరియల్ తో ఒక మంచి కథ చెప్పొచ్చు కదా అనిపించింది. అవన్నీ ఒక కథగా చేసి స్క్రీన్ పై చూపించడం జరిగింది. ఇది పర్టికులర్ ఒక పర్సన్ రియల్ లైఫ్ ఇన్సిడెంట్ కి సంబంధించిన కథ కాదు. చాలా సంఘటనల స్ఫూర్తి ఉంది. ఇది కంప్లీట్ గా ఫిక్షనల్ కథ. చదివిన కేసుల ఎసెన్స్ తో ఒక ఫిక్షనల్ స్టోరీ చేయడం జరిగింది. ఈ సినిమా కోసం ఫోక్సో యాక్ట్ గురించి క్షుణ్ణంగా చదువుకున్నాను. కోర్టు, లా, పోలీస్ కి సంబధించిన చాలా మందిని కలసి చాలా విషయాలు గ్యాదర్ చేశాను.

**నాని గారికి కథ చెప్పడం ఎలా అనిపించింది?**

నాని గారికి కథ చెప్పడం వెరీ హ్యాపీ మూమెంట్. ఆయనకి కథ చెప్పడానికి దాదాపు 8 నెలలు వెయిట్ చేశాను. ఫైనల్ గా ఆయన కథ వినే మూమెంట్ వచ్చింది. ఆయన కథ విన్న విధానం చూసి నాకు చాలా ఆనందంగా అనిపించింది. దాదాపు రెండున్నర గంటల కథని సింగిల్ సిటింగ్ లో విన్నారు. కథ మొత్తం విని నిల్చుని షేక్ హ్యాండ్ ఇచ్చి 'వెల్కమ్ టు వాల్ పోస్టర్ సినిమా' అన్నారు. అది నా జీవితంలో హై మూమెంట్. అది నిజంగా గ్రేట్ ఎక్స్పీరియన్స్.

**చాలా కోర్ట్ రూమ్ డ్రామాలు వచ్చాయి కదా ఈ సినిమా ఎంత ప్రత్యేకంగా ఉండబోతుంది?**

చాలా కోర్ట్ రూమ్ డ్రామాలు చూసాం. కానీ ఒక లవ్ స్టోరీ ని కోర్ట్ రూమ్ డ్రామాగా ఎప్పుడు చూడలేదని భావిస్తున్నాను. ఇందులో లవ్ స్టోరీ, కోర్ట్ రూమ్ డ్రామా చాలా ప్రత్యేకంగా ఉంటాయి.

**ఫోక్సో చట్టం ఈ కథలో ఏమేరకు ఉంటుంది?**

ఫోక్సో చాలా ముఖ్యమైన ఆక్ట్. నిజానికి ఆ చట్టం గురించి బయట ప్రపంచానికి చాలా తక్కువ తెలుసు. దాని గురించి కొంచెం డీటెయిల్ గా చెప్తే బాగుంటుందని అనిపించింది. అది ఈ సినిమాలో చూస్తారు.

**రోషన్ శ్రీదేవి క్యారెక్టర్స్ గురించి?**

ఈ సినిమాలో అన్ని పాత్రలని ఆడిషన్స్ చేసి తీసుకున్నాం. చందు పాత్ర ప్లే చేయడానికి రోషన్ చాలా తపనపడ్డాడు. సెలెక్ట్ అయిన తర్వాత తను చేసిన ఫాలోఅప్ అద్భుతం. చాలా ఫ్యాషన్ చూపించాడు. చందు పాత్రని త్వరగానే క్లోజ్ చేసాం కానీ జాబిల్లి పాత్ర కోసం చాలా సెర్చ్ చేసాం.



Printed, Published and Owned by CHERUKU UPENDAR, Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Tirumala Nagar Colony, Police Lane, Amberpet, Hyderabad-500 013 Telangana.
Editor: CHERUKU UPENDAR, Publication at HAMSA PUBLICATIONS, H.No: 7-83/2, Hanuman Nagar Colony, Kuntloor, Abdullapurmet Mandal, Hayath Nagar, Pin:501505, Rangareddy District/Hyderabad City, Telangana.
E-mail: prabhathasuryudunewsdesk@gmail.com RNI: TELTEL12215